సాక్షి 24|7

జనగామ

గురువారం 31-8-2017

మంచి పరిశోధనలు జరగాలి

- వీసీ నాయకత్వంలో సమస్యలు అధిగమించాలి
- నిష్పక్షపాతంగా నివేదిక రూపకల్పన
- న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌సీ గౌతమ్

- 10లో▸





బరాబర్

ఇక పక్కాగా ఎరువుల బస్తాల పంపిణీ

- రైతుల వేలిముద్రతోనే కంపెనీకి సబ్సిడీ కేటాయింపు
- ఆధార్ అనుసంధానంతో అక్రమాలకు అడ్డుకట్ట
- నేటిలోగా పీఓఎస్‌లు ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం సూచన

జనగామ:

కేంద్ర ప్రభుత్వం ఎరువులపై రైతులకు అందిస్తున్న సబ్సిడీపై కొత్త విధానాన్ని అమలులోకి తీసుకొస్తోంది. ఇక ఇప్పటి నుంచి ఒక్కో బస్తాకు లెక్క కట్టి పంపిణీ చేసేందుకు అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు రైతులు ఆయా కేంద్రాల నుంచి ఎరువుల బస్తాను కొనుగోలు చేసే సమయంలో పరికరంపై వేలిముద్ర పెడితేనే కంపెనీ అకౌంట్‌లోకి నేరుగా సబ్సిడీ వెళ్లనుంది. ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ ఎరువుల్లో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు భవిష్యత్‌లో నేరుగా రాయితీ బదిలీ (డీబీటీ) విధానాన్ని అమలు చేసేందుకు సంబంధితశాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు నేటి (గురువారం)లోగా దేశ వ్యాప్తంగా ఎరువుల దుకాణాలను ఆన్‌లైన్ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఎరువులు విక్రయించే ప్రతి దుకాణంలో పాయిం ట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని

- మిగతా 2లో▸

“ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ పథకంలో అధికారుల పనితీరు బాగా లేదు. పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఏజెన్సీల వ్యవహారం సరిగా లేదు. 2018 జనవరి ఒకటిన నూతన సంవత్సర కానుకగా ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాల్సిందే. ఇప్పటికైనా పనుల్లో వేగం పెంచండి.

– కడియం శ్రీహరి, డిప్యూటీ సీఎం

ప్చ్.. బాగా లేదు

‘మిషన్’ నత్తనడకపై డిప్యూటీ సీఎం అసహనం

- ఏజెన్సీ తీరుపై మండిపడిన కడియం శ్రీహరి
- పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- నూతన సంవత్సర కానుకగా ప్రజలకు భగీరథ నీరు అందించాలి
- వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం
- రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి
- 10లోగా చెరువుల్లో చేపలు వేయాలని సూచన
- ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష

- హన్మకొండ





సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, హాజరైన కలెక్టర్ శ్రీదేవసేన, వివిధశాఖల అధికారులు

- వివరాలు 11లో▸



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సురేష్‌రాథోడ్

నిట్‌లో డ్రగ్స్ జాడలు

- కొరియర్ ద్వారా కళాశాలలో క్రిస్టల్స్
- గోవా, హైదరాబాద్‌లో స్ట్రిప్స్ కొనుగోలు
- మత్తును అరికట్టేందుకు కానరాని చర్యలు
- గతంలో ఒక విద్యార్థి ఆత్మహత్య
- తాజాగా ఇద్దరు స్టూడెంట్లు అరెస్టు

- మెయిన్‌లో▸

-సాక్షి ప్రతినిధి, వరంగల్

ట్రాన్స్‌కో ఉద్యోగులకు జీపీఎఫ్ కల్పిస్తాం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వేణుగోపాల్‌రావు

బచ్చన్నపేట: ఎన్నో ఏళ్లుగా ట్రాన్స్‌కో ఉద్యోగులు ఎదురుచూస్తున్న జీపీఎఫ్ సౌకర్యాన్ని కల్పిస్తామని రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి వేణుగోపాల్‌రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పీఆర్‌సీ 27.5 శాతాన్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30 శాతం పెంచిందన్నారు. అలాగే 5,056 అదనపు పోస్టులు మంజూరు చేయడంతో ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న చాలా మందికి ప్రమోషన్లు వచ్చాయన్నారు. 20,903 కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను ట్రాన్స్‌కోలో విలీ నం చేశారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యవర్గ సభ్యులు సుధీర్‌కుమార్, రాజేంద్ర ప్రసాద్, నర్సయ్య, నర్సింహ్మాస్వామి, ప్రవీణ్‌కుమార్, ప్రసాద్, రవి, జానీ, హనుమ పాల్గొన్నారు.

బమ్మెర'ను అభివృద్ధి చేయడం హర్షణీయం



మాట్లాడుతున్న రంగాచార్యులు

పాలకుర్తి: సహజకవి పోతన జన్మించిన బమ్మెర గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయడం హర్షణీయమని తెలుగు విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రంగాచార్య అన్నారు. మండలంలోని బమ్మెర జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పోతన జయంతిని సోమనాథ కళాపీఠం గౌరవాధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా రంగాచార్య మాట్లాడుతూ పోతన కవితా మాధుర్యం, వ్యక్తిత్వం అనితర సాధ్యమన్నారు. పోతన జన్మస్థలం ఎంతో పవిత్ర మైందన్నారు. పోతన కవిత్వం తరతరాలుగా ఉన్నతమైన రచనలుగా మిగిలిపోతాయన్నారు. కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షురాలు రాపోలు శోభారాణి, కోశాధికారి ఇమ్మడి దామోదర్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సూరం లక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధు, కుమారస్వామి పాల్గొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

న్యూశాయంపేట: దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని సీపీఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.శ్రీనివాసరావు అన్నారు. హన్మకొండలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని గట్టెక్కించాలంటే స్వామినాదన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. వచ్చే నెల 18న నిర్వహించనున్న జాతీయ ప్రజాసంఘాల సదస్సుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకట్ మాట్లాడుతూ మూడేళ్లలో టీఆర్‌ఎస్ ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా భూసర్వే పేరుతో బడా భూస్వాములకు భూములను కట్టబట్టేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. సీపీఎం అర్బన్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

అధ్వానంగా 'భగీరథ' పనులు



పైపులైన్ తవ్వకాలతో రహదారిపై ఉన్న రాళ్లు, మట్టి కుప్పలు

- ఊరంతా సీసీ రోడ్ల ధ్వంసం
- పగిలిన పైపులైన్లతో తాగునీటి కొరత
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



గ్రామ ప్రధాన వీధిలో పాడైన సీసీ రోడ్లు

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపూర్‌లో ఇష్టారాజ్యంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు గ్రామస్తులకు ఇబ్బందిగా మారాయి. అందంగా ఉన్న సీసీ రోడ్లను జేసీబీతో తవ్వకాలు జరపడంతో రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా తాగునీటి పైపులైన్లు పగిలి నీటిఎద్దడి నెలకొంది. ఫలితంగా నెల రోజులుగా పలు కాలనీల్లో నీటి కోసం గ్రామస్తులు అల్లాడుతున్నారు. మిషన్ భగీరథ పనులు దక్కించుకున్న ఓ కన్‌స్ట్రక్షన్ వారు పనులు చేయాల్సి ఉండగా వారు సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పడంతో నాసిరకంగా పనులు చేస్తూ చేతులు దులుపుకొని వెళ్తున్నారు. నాణ్యత లేని పనులపై అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు చేపట్టిన సబ్ కాంట్రాక్టర్లు పైపు లైన్లు వేశాక ధ్వంసమైన సీసీ రోడ్లకు, పైపులైన్లకు మరమ్మతు చేయాల్సిన బాధ్యత ఉంటుంది. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో తమకు ఎందుకులే అనే చందంగా సబ్ కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారు.కొన్ని చోట్ల పైపులైన్లకు తీసిన గోతులు పూడ్చకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత ఉఉన్నతాధికారులు స్పందించి పగిలిన పైపులైన్లకు మరమ్మతు చేసి, ధ్వంసమైన సీసీ రోడ్లను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవాలి



మిషన్ భగీరథ పనులతో పైపులైన్లు పగిలిపోవడంతో గ్రామంలో తాగునీటికోసం అవస్థలు పడుతున్నాం. సీసీ రోడ్లు తవ్వి వదిలేయడంతో రహదారిపై రాళ్లు, మట్టి కుప్పలు అలాగే ఉన్నాయి. రాక పోకలకు చాలా ఇబ్బందులు పడాల్సివస్తుంది. అధికారులు పట్టించుకోవాలి.

- కట్ల సదానందం, గ్రామస్తుడు

నాసిరకంగా పనులు చేశారు



ముగ్గురు సబ్ కాంట్రాక్టర్లు చేసిన మిషన్ భగీరథ పనులు నాసిరకంగా ఉన్నాయి. పైపులైన్లకు తవ్వకాలు చేయడంతో సీసీ రోడ్లు, పైపులైన్లు ధ్వంసమయ్యాయి. సీసీ రోడ్లను పునరుద్ధరించక పోవడంతో రోడ్లు పాడయ్యాయి. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

- దొంగ అంజిరెడ్డి, సర్పంచ్

బరాబర్

▶మొదటిపేజీ తరువాయి

కోరింది. తద్వారా ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టం (ఎఫ్‌ఎంఎస్)తో ఎరువులు కొనుగోలు చేసే రైతుల వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయనుంది. దీంతో వీటి అమ్మకాలు ఇక పక్కాగా జరుగనున్నాయి.

ఆన్‌లైన్‌లో అమ్మకాల వివరాలు..

జిల్లాలో 110 ఎరువుల దుకాణాలు, 10 సహకార సంఘాలు ఉన్నాయి. 13 మండలాల పరిధిలో ఖరీఫ్, రబీ సీజన్లలో 3,18,805 ఎకరాల్లో పత్తి, వరి, మక్క, మిరప, నువ్వులు, కంది, పెసర్లు తదితర పంటలను సాగు చేస్తున్నారు. కాగా, ఏటా ఖరీఫ్‌లో 1.66 వేల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 72 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులు వినియోగిస్తున్నారు. అయితే ఎరువుల అమ్మకాల విషయంలో లెక్క పక్కాగా ఉండేలనే ఉద్దేశంతో కేంద్రం మరో అడుగు ముందుకు వేసింది. ఎరువుల అమ్మకాలపై కాకి లెక్కలు చెబుతూ రాయితీ పొందే కంపెనీలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఎరువుల, క్రయ విక్రయాలకు సంబం చిన లెక్కలను తెలుసుకునేందుకు కేంద్రంకంపెనీలపైనే ఆధారపడాల్సి వచ్చేది. ఇందులో అనేక అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం సేకరించింది. ఆయా కంపెనీలు ఏటా ఇచ్చే లెక్కల ఆధారంగానే రూ.కోట్లలో రాయితీ ముట్టజెప్పేది. దీంతో ఎరువులు పక్కదారి పట్టినా గుర్తించే పరిస్థితి ఉండేది కాదు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఎఫ్ఎంఎస్ ఏర్పా చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రతి ఎరువుల దుకాణంలో పీఓఎస్ మిషన్‌తో పాటు సదరు వ్యాపారులకు ప్రత్యేక మైన కోడ్ కేటాయిస్తారు. ఈ మిషన్‌లో రైతుల వేలిముద్రలతో పాటు ఆధార్ నంబర్, సమగ్ర సమాచారాన్ని లింకు చేస్తారు. ఇందులో ఉన్న డేటా ఢిల్లీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ సర్వర్‌లో నమోదవుతుంది. ఎరువుల అమ్మకాల వివరాలను కేంద్రం ఆన్‌లైన్‌లో ఎప్పటి కప్పుడు చూసుకునే వీలుంటుంది. పీఓఎస్ మిషన్ ద్వారా నమోదైన ఎరువుల బస్తాలకు మాత్రమే సబ్సిడీని విడుదల చేయనుంది. ఎరువుల దుకాణంలో రైతు బస్తాను కొనుగోలు చేసి పరికరంపై వేలిముద్ర పెట్టగానే.. సబ్సిడీ నగదు నేరుగా కంపెనీ అకౌంట్‌లో కలిసిపోయే విధంగా టెక్నాలజీని రూపొందించారు. అలాగే డీలర్ల వద్ద ఉన్న నిల్వలు, అమ్మిన వివరాలను ఏరోజుకారోజు తెలుసుకుంటారు. ఈ విధానాన్ని ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ట్రయల్ రన్‌గా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయానికి సంబంధించిన పూర్తి సమాచరాన్ని క్రోడీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకొచ్చిన 'భువన్ పోర్టల్ '(ఈ–పాస్ విధానం)కు పీఓఎస్‌ను అనుపసంధానం చేయనున్నారు.

ఎరువుల దుకాణానికి వెళ్లగానే..

భువన్ పోర్టల్‌ను అన్ని ఎరువుల దుకాణాలకు అనుసంధానం చేయనున్నారు. రైతు క్లస్టర్ల వారీగా చేసిన భూపరీక్షల వివరాలను ఇందులో పొందుపరుస్తారు. రైతు ఎరువుల బస్తా కోసం ఫర్టిలైజర్‌కు వెళ్లిన సమయంలో ఆధార్ నంబర్‌తో ఆయన బయోడేటా పూర్తిగా పరిశీలిస్తారు. దీని ఆధారంగా రైతు పొలంలో ఏయే పంటలు సాగు చేశారు.. ఎన్ని ఎరువుల బస్తాలు ఇవ్వాలనే దానిపై సదరు వ్యాపారి సమాచారం అందించాల్సి ఉంటుంది. రైతుపై ఎరువులు భారం తగ్గించి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభా లు వచ్చేలా కేంద్రం అలోచిస్తుంది. సేంద్రియ వ్యవసాయానికి పెద్ద పీట వేసేందుకు సంకల్పిస్తుంది.

జిల్లాలో ఎరువుల సర్వే పూర్తి చేశాం..



జిల్లాలో ఎరువుల అమ్మకాలు, వాటి వివరాలను పూర్తిగా సేకరించాం. ఈ నివేదికలను రాష్ట్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు పంపించాం. పీఓఎస్ అమలుపై ఆదేశాలు ఇంకా అందలేదు. ఈ నెలాఖరు వరకు ఎరువుల దుకాణాల్లో ట్రయల్‌రన్ నిర్వహిస్తాం. ఈ పద్ధతి కొంత ఆలస్యం అయినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సూచన ప్రాయంగా తెలిసింది.

- వీరూనాయక్, డీఏఓ, జనగామ

తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- రూ.5.5లక్షల విలువల గల బంగారం, వెండి, ల్యాప్‌టాప్ స్వాధీనం



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఏసీపీ పూజ



స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడిన ముగ్గురు దుండగులు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. చోరీ చేసిన ఆభరణాలను వరంగల్ ఎల్లంబజార్‌లో విక్రయిస్తుండగా పక్కా సమాచారంతో సీసీఎస్ పోలీసులు వల పన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.5.5 లక్షల విలువల గల 158 గ్రాములు బంగారం, 350 గ్రాముల వెండితో పాటు ల్యాప్‌టాప్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను క్రైం ఏసీపీ పూజ మంగళవారం మట్టెవాడలోని సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా ములుగు ఘణపురం మండలానికి చెందిన నెరడిగొమ్ము కిషోర్‌కుమార్.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వినాయకనగర్ కుతుబుల్లాపూర్‌లో ఉంటున్నాడు. ఇతను కొంతకాలం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డాటాఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసి కొద్ది రోజుల క్రితం గోదావరిఖనికి వచ్చాడు. అదే ప్రాంతానికి చెందిన వడ్ల రవితో పరిచయం ఏర్పడి ఇద్దరూ మద్యానికి బానిసయ్యారు. జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో చోరీలకు పాల్పడ్డారు.

జైలు నుంచి విడుదలై..

గతంలో ఈ నిందితులిద్దరూ గజ్వేల్, హుజురాబాద్, జగిత్యాల పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లారు. అలాగే, 2005లో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసుల్లో కిషోర్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీపీ వివరించారు. ఈ ఏడాది జూన్‌లో సిద్దిపేట పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించగా బెయిల్‌పై వచ్చిన కిషోర్‌కుమార్ తిరిగి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. మరో నిందితుడు నాగర్‌కర్నూల్ జిల్లా వరికొప్పుల గ్రామానికి చెందిన కంప నిరంజన్.. మంచిర్యాల, గోదావరిఖని, సుల్తానాబాద్, పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లాడు. ఈనెల 17న నిరంజన్‌తో మరో నిందితుడు చితరి శ్రీనివాస్‌తో కలిసి నగరంలోకి వచ్చి కాజీపేట పీఎస్ పరిధిలోని ప్రశాంత్‌నగర్, జఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామం లో తాళం వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు.

వరుస చోరీలపై నిఘా..

నగరంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు స్థానిక బులియన్ మార్కెట్‌పై నిఘా పెట్టామని ఏసీపీ పూజ తెలిపారు. చోరీ చేసిన బంగారం, వెండిని విక్రయించేందుకు నిందితు లు బుధవారం వరంగల్‌లోని బులియన్ మార్కెట్‌కు వస్తు న్నట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఆభరణా లు అమ్మడానికి ముగ్గురు నిందితులు వస్తున్నారనే పక్కా సమాచారంతో సీఐ డేవిడ్‌రాజ్ తన సిబ్బందితో అక్క డి వెళ్లారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

పోలీసులకు సీపీ అభినందన

నిందితులను అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ చూపిన ఏసీపీ పూజ, సీఐ డేవిడ్ రాజ్, ఎస్సై సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏఎస్సై సంజీవరెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు వీరస్వామి, శివకుమార్, శ్రీనివాసరాజు, కానిస్టేబుళ్లు మహ్మద్‌అలీ, మహేశ్వర్, రవికుమార్, రాజశేఖర్ హరికాంత్, జంపయ్యను సీపీ సుధీర్‌బాబు అభినందించారు. నగరంలో ఎక్కడా చోరీలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

నర్సింహులపేట(డోర్నకల్): మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ శివారు రూప్లాతండా సమీపంలోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎస్సై రాజ్‌కుమార్, స్థానికుల కథనం ప్రకారం.. రూప్లాతండా సమీపంలో కొమ్ములవంచకు వెళ్లే దారిలోని దుర్గమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి దుండగులు హుండీలు, అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్లారు. కాగా రూ.7వేల విలువ గల బంగారం, రూ.4 వేల విలువ గల వెండి, రెండు హుండీలు, సుమారు రూ.4 వేల నగదు చోరీకి గురైనట్లు ఆలయ చైర్మన్ హచ్చునాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నెల్లికుదురు ఎస్సై రాజ్‌కుమార్, నర్సింహులపేట ఎస్‌హెచ్‌ఓ రవీందర్.. సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశువుల అక్రమ తరలింపునకు యత్నం

- ఇద్దరిపై కేసు



పశువులను పరిశీలిస్తున్న పశువైద్యాధికారి రాంచందర్‌నాయక్, ఎస్సై అశోక్

కురవి: పశువులను అక్రమంగా తరలించేందుకు యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై తీగల అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నిందితులు మోహన్, రమేష్.. మండలంలోని లచ్చిరాంతండా సమీపంలోని గుట్టల వద్ద మంగళవారం 53 పశువులను కట్టేసి, అక్కడి నుంచి తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. బీజేపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే రోజు రాత్రి కురవి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పశువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితులు బోడ మోహన్, జినుక రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు ఉన్న పశువులను అప్పగించి, మిగిలిన పశువులను గోశాలకు తరలిస్తామని కురవి పశువైద్యాధికారి చంద్రునాయక్ తెలిపారు.

అనాథ వృద్ధుడి మృతి

ఏటూరునాగారం: జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కన్నాయిగూడెంలోని పీహెచ్‌సీ ఎదుట బుధవారం 65ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. ఏఎస్సై శ్యాం కథనం ప్రకారం.. రెండు రోజుల క్రితం ఆస్పత్రి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో వృద్ధుడిని వదిలివెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతూ అతను బుధవారం మృతి చెందాడు. కాగా పోస్టుమార్టం నిమిత్తం సామాజిక ఆస్పత్రికి తరలించామని ఏఎస్సై తెలిపారు. వృద్ధుడి వివరాలు తెలిసినవారు తమను సంప్రదించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- భద్రాద్రి కొత్తగూడం జిల్లా ఎదిరగుట్టల సమీపంలో ఘటన
- సూరవీడు గ్రామంలో విషాదం



ఘటన స్థలంలో శివ, లక్ష్మణ్ మృతదేహాలు

వెంకటాపురం(కె)(భద్రాచలం): రోడ్డు మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండల సరిహద్దులోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎదిరగుట్ట సమీపంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా వెంకటాపురం(కె) మండలంలోని సూరవీడు గ్రామానికి చెందిన కెక్కెం శివ(30), ముక్కెర లక్ష్మణ్(40) ద్విచక్ర వాహనంపై చర్ల వైపు నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. ఎదిరగుట్టల మలుపు వద్ద ద్విచక్ర వాహనం వేగాన్ని అదుపు చేయలేక వెంకటాపురం వైపు నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టారు. దీంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు శివ సూరవీడు పంచాయతీ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ముక్కెర లక్ష్మణ్ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నా రు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సూరవీడు గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రమాదం.. విషాదం

హైడ్రా వాహనం ఢీకొని ఆటోడ్రైవర్ మృతి

న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల రాస్తారోకో



మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న బంధువులు

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నడిచివెళ్తున్న ఓ ఆటో యజమాని(డ్రైవర్)ను వాహనం ఢీకొట్టడంతో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఎల్లంపేట శివారు లక్ష్మతండాకు చెందిన గుగులోతు రవినాయక్(30) ఇటీవలే ఆటో కొనుగోలు చేసి మరిపెడ నుంచి తొర్రూరు వైపు ప్రయాణికులను చేరవేస్తుంటాడు. బుధవారం కార్గిల్ సెంటర్ సమీపంలో ఆటోస్టాండ్ వద్ద ఆటో నిలిపి రోడ్డు దాటుతుండగా ఖమ్మం నుంచి తొర్రూరు వైపు వెళ్తున్న హైడ్రా వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో వాహనానికి ముందు ఉన్న కొండి.. రవినాయక్ తలకు తగిలింది. దీంతో రవి అక్కడే పడిపోగా అతనిని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అయితే రవి అప్పటికే మృతి చెందాడని వైద్యులు చెప్పారు. కాగా తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్గిల్ సెంటర్ వద్ద రవి మృతదేహంతో కుటుంబ సభ్యులు రాస్తారోకో నిర్వహించారు. సీఐ ఇస్లావత్ శ్రీనివాస్, ఎస్సై లావుడ్య నరేష్ అక్కడికి చేరుకుని సముదాయించడంతో వారు రాస్తారోకో విరమించారు. అయితే న్యాయం చేసేవరకూ రవి మృతదేహాన్ని పోస్టుమార్టంకు అనుమతించమని కుటుంబసభ్యులు స్పష్టం చేశారు. రాత్రి కావడంతో రవి మృతదేహాన్ని పీహెచ్‌సీలో ఉంచారు. కాగా మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి 'రెడ్యా' పరామర్శ

స్థానిక పీహెచ్‌సీలో రవినాయక్ మృతదేహాన్ని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రామసహాయం రంగారెడ్డి, గుడిపుడి నవీన్, డీఎస్ రవిచంద్ర, రామసహాయం సత్యనారాయణరెడ్డి, అయూబ్‌షా ఉన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైల్వే ప్రయాణికుల రక్షణే లక్ష్యం

- 182 టోల్‌ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- ఆర్‌పీఎఫ్ సీనియర్ డీఎస్సీ


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్సీ రామకృష్ణ

కాజీపేట రూరల్: రైలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకే చేర్చడమే ఆర్పీఎఫ్ లక్ష్యమని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సికింద్రాబాద్ సీనియర్ డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ భూక్యా రామకృష్ణ అన్నారు. బుధవారం కాజీపేట ఆర్పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది పని తీరును పర్యవేక్షించారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే 182 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని ప్రయాణికులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైళ్లలో చోరీలను నివారించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. రైళ్లలో హిజ్రాల సమస్యల నుంచి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ట్విట్టర్, ఆన్‌లైన్ ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారించేందుకు చర్య తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాలంలో హిజ్రాలపై 200 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఆర్పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ మురళీకృష్ణ, ఆర్పీఎఫ్ సీఐ వీరన్న పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న సీసీఈ గోపిసింగ్

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన సీసీఈ

మహబూబాబాద్ రూరల్: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ చీఫ్ కమ్యునికేషన్స్ ఇంజనీర్ బి.గోపీసింగ్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాట్ ఫాం నం. 1, 2పై ఉన్న వసతులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ, వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. కమర్షియల్, ఇతర అధికారులు, సిబ్బంది ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై అధికారులను హెచ్చరించారు. స్టేషన్ సేఫ్టీ, స్వచ్ఛభారత్ నిర్వహణపై సమీక్షించారు. డివిజనల్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ ఎంవీఎస్ఎస్ ప్రసాద్, వరంగల్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌గోపాల్, టెక్నికల్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ప్రేమ్‌దాస్, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు దారునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే కహానీ

డీజిల్ లోకోషెడ్‌లో రైల్వే కార్మికుల నిరసన

పోస్టులను సరెండర్ చేయరాదని డిమాండ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్‌లో బుధవారం రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో గల గుంతకల్, గుత్తి, విజయవాడ, మౌలాలీ, కాజీపేట డీజిల్ లోకోషెడ్‌లో ఉన్న 49 పోస్టులను సరెండర్ చేయాలని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రాంచ్ సెక్రటరీ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ సరెండర్ చేసే 49 పోస్టుల మనీ వ్యాల్యుతో గుంతకల్ నుంచి నంద్యాల వరకు విద్యుదీకరణకు ఉపయోగించే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ప్రస్తుతం షెడ్‌లో ఉన్న లోకోల నిర్వహణతో కార్మికులపై అదనపు పని భారం పడుతుందని, ఇప్పుడు కొత్తగా సరెండర్ చేసే పోస్టులతో మరింత పని భారం పడనుందన్నారు. పెండింగ్‌లో ఉన్న గ్రేడ్- 1 నుంచి ఎంసీఎం పదోన్నతులను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఎస్.సూర్యనారాయణ, వేదప్రకాష్, వి.సారంగపాణి, ఎన్.సుబ్రమణ్యం, డి.వెంకటస్వామి, పి. రమేష్, ఎ.యాదగిరి, ఎస్‌కె.జానీ, నాగరాజ్, ఎస్.శ్రీనివాస్, కేవీ.రావు, వి.భిక్షపతి, ఇందిర, రమణలు పాల్గొన్నారు.

'బట్టి' మాటలు కట్టిపెట్టు

- కాంగ్రెస్ గూటికి టీఆర్‌ఎస్ నాయకులని బట్టి విక్రమార్క ప్రకటించడం హాస్యాస్పదం
- ఎద్దేవా చేసిన టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు


మాట్లాడుతున్న తక్కళ్లపల్లి రవీందర్‌రావు

హన్మకొండ: టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు 8 మంది మంత్రులు, 15 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని, వారంతా టీఆర్‌ఎస్‌ను వీడనున్నట్లు మల్లు బట్టి విక్రమార్క అనడం హాస్యాస్పదమని వరంగల్ ఉమ్మడి జిల్లా టీఆర్‌ఎస్ అధ్యక్షుడు తక్కళ్ళపల్లి రవీందర్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం టీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరకుండా ఉండేందుకు మల్లు బట్టి విక్రమార్క జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్‌ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్‌కు సమర్థవంతమైన నాయకత్వం లేదని విమర్శించారు. 2019లో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. టీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులపై విమర్శించడం సరికాదన్నారు. మిషన్ భగీరథ, ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ కాకతీయ చాలా అద్భుత ఫలితాలు ఇస్తాయన్నారు. రైతుల సమగ్రాభివృద్ధి కోసం చేపడుతున్న భూ సర్వే ద్వారా వారికి లబ్ధి చేకూరుతుందన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు మార్నేని రవీందర్‌రావు, ఎడవెల్లి కృష్ణారెడ్డి, జన్ను జకార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, చేవెల్లి సంపత్, రాజు, కత్తరపల్లి దామోదర్, హరిరమాదేవి, శ్రీజానాయక్, పద్మ, రహిమున్నీసా బేగం పాల్గొన్నారు.



ఆదమరిస్తే.. అంతే



జనగామ అర్బన్: పట్టణంలోని బాలాజీనగర్ కాలనీలో మోరీని నిర్మించిన అధికారులు దానిపై కప్పును పూర్తిగా మూయకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రివేళ ఆదమరిస్తే కాల్వలో పడిపోవడం ఖాయమంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346396

పట్టణంలో ట్రా'ఫికర్'

- నిబంధనలు పాటించని వాహనదారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



ప్రధాన రహదారిపైనే వాహనాలు పార్కింగ్ చేసిన దృశ్యం



నిబంధనలు పాటించకుండా వెళ్తున్న వాహనదారులు

జనగామ అర్బన్:

పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. జిల్లా కేంద్రం ఏర్పాటు తర్వాత జనగామ–హైదరాబాద్, హన్మకొండ జాతీయ రహదారితో పాటు సిద్ధిపేట, సూర్యాపేట రహదారులపై వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి.స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో ఉదయం నుంచి రాత్రి వరకు నిత్యం ట్రాఫిక్ నెలకొంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో కొన్నిసార్లు రద్దీ ఎక్కువగా ఉండటంతో మాత్రం ట్రాఫిక్ జామ్ అవుతోంది.

సిగ్నలింగ్ వ్యవస్థ ఉన్నా...!

జనగామ ఆర్టీసీ చౌరస్తాలో సిగ్నలింగ్ వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేసినా కొందరు వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు కొన్నిసార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చౌరస్తా వద్ద ఉన్న సిగ్నలింగ్ పాయింట్ వద్ద రెడ్, గ్రీన్‌లైట్లు ఎక్కువ సమయాన్ని తీసుకోవడం వల్లే ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు రాంగ్ రూటులో వచ్చే వాహనాలు పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తుండగా రోడ్లపై తేలిన కంకర వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

డివైడర్లను ఏర్పాటు చేయాలి



జనగామ– హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై డివైడర్లను ఏర్పాటు చేయకపోడంతో పాటు గల్లీలోకి భారీ వాహనాలు వెళ్లకుండా చూడాలి. ప్రధాన రహదారిపై వాహనాలను నిలపవద్దు

– పాము గోపి, జనగామ

సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరచాలి



ఆర్టీసీ చౌరస్తాలో ఉన్న సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగుపరచాలి. రెడ్‌లైట్, గ్రీన్‌లైట్లకు మధ్య ఉన్న భారీ సమయాన్ని తగ్గించడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించవచ్చు.

– సామల పరమేశ్వర్, జనగామ

న్యూస్ బాక్స్

భూసార పరీక్షలను ఆన్‌లైన్ చేయాలి

జనగామ అర్బన్: రైతు సమగ్ర సర్వే భూసార పరీక్షలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏడీఏ లాల్‌చంద్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన వ్యవసాయశాఖ, విస్తరణశాఖాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రైతుల సంక్షేమం కోరి ప్రభుత్వ ప్రవేశపెట్టిన సమగ్ర సర్వే ఎంతో మేలు చేస్తుందన్నారు. అదేవిధంగా భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారుల సూచనల మేరకు పంటలపై ఎరువులు, పురుగుల మందుల వేయాలని సూచించారు. మావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏడీఏ సుగుణాకర్, పాలకుర్తి ఏడీఏ రాధిక తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే చెరువులను నింపాలి

నర్మెట:



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మండలంలోని చెరువులు కుంటలను తక్షణమే గోదావరి జలాలతో నింపాలని కొమురవెళ్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ గొల్లపెల్లి కుమారస్వామి డిమాండ్ చేశా రు. మండల కేం ద్రంలోని చౌరస్తాలో సుమారు రెండు గంటలకు పైగా కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి గోదావరి జలాలు వచ్చి ఐదేళ్లు దాటుదున్నా నేటికి మండల కేంద్రంలోని చెరువులతో పాటు మచ్చుపహాడ్ చెరువు కుంటలోకి చుక్క గోదావరి నీరు చేరలేదన్నారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ శ్రీపతి వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కళ్యాణం మురళి, వగలబోయిన యాదగిరి, జంగిటి అంజయ్య, సుధాకర్, అంజయ్య, సరాబు మధు, వెంకటయ్య, ప్రభాకర్, అశోక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పచ్చిగడ్డితో పాల ఉత్పత్తి సాధ్యం



రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రవిప్రసాద్

జనగామ అర్బన్: అధిక పాల ఉత్పత్తికి పచ్చిగడ్డి పశుగ్రాసంగా ఎంతో మేలు చేస్తుందని మండల పశువైద్యాధికారి డాక్టర్ రవిప్రసాద్ అన్నారు. నాబార్డు ఎస్‌డీపీ ఆర్థిక సహకారంతో క్రాప్స్ సంస్థ సౌజన్యంతో మండలంలోని పెద్దపహాడ్‌లో బుధవారం రైతులకు అధిక పాల ఉత్పత్తి, పంటలో పోషకాల సమతుల్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం పొడువునా పాడి పశువులకు పచ్చిమేత ఉండేటట్లు రైతుల ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం స్టైలో గడ్డి విత్తనాలు సబ్సిడీ ద్వారా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పంటలలో లోపించే సూక్ష్మ పోషకాలు జింక్ ఇనుము, మెగ్నీషియం, బోరాన్ లోపాల నివారణకు రైతులు సేంద్రియ ఎరువులను వాడాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ సమాచారాన్ని తెలిపే సిమ్‌కార్డులను రైతులకు అందజేశారు. వాటర్ కమిటీ చైర్మన్ దండు కనకయ్య, క్రాప్స్ సీఈఓ లింగయ్య, సర్పంచ్ భూక్య శంకర్‌నాయక్, ఎంపీటీసీ రాజగోపాల్, శ్రీధర్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ఎస్సీ రుణాల ఎంపికకు గ్రామసభలు ఖరారు

జనగామ అర్బన్: ఎస్సీ రుణాల లబ్ధిదారుల (2017–18) ఎంపిక కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహ్మద్ హశీమ్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల తేదీలను ప్రకటించారు.సెప్టెంబర్ 4న శామీర్‌పేట, పెంబర్తి, వెంకిర్యాల, ఎర్రగొల్లపహాడ్, వడ్లకొండ, పెద్దపహాడ్, 5న యశ్వంతాపూర్, మరిగడి, పసరమడ్ల, గానుగుపహాడ్, చీటకోడూర్, ఒబుల్‌కేశ్వాపూర్‌లో, 6న ఎల్లంల చౌడారం అడవికేశ్వాపూర్, గోపిరాజుపల్లి, 7న సిద్దెంకి పెద్ద రాంచర్ల గ్రామాల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1428	1058
పల్లికాయ	4300	2000
కందులు కొత్తవి	4326	3859
పెసర్లు	4959	3259
ఆముదాలు	3666	3666
ఆలుచందలు (నల్లవి)	5255	4812
కుంకుడుకాయ	1059	1059
చిక్కుడు	2501	2501
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5120	4750
పసుపు(క్వింటాల్)		
కాడి	7000	6000
గోల	6600	5600
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	3200	1200
తాలు	1100	500

పాడి-పంట

చీడపీడలు-నివారణ చర్యలు

దుగ్గొండి(నర్సంపేట): ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంట వివిధ ప్రాంతాలలో 20 నుంచి 30 రోజుల వయసులో ఉంది. వరి దుబ్బుల పిలకలు తొడుగుతున్నాయి. ఈ దశలో పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటేనే అధిక పిలకలు వస్తాయి. మారిన వాతావరణ పరిస్థితుల ప్రభావంతో వరి పంటలో ఉల్లికోడు(గొట్టాలపురుగు) ఉధృతి ఎక్కువగా కనిపిస్తోందని వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం వరి పంట శాస్త్రవేత్త సతీష్‌చంద్ర తెలిపారు. రైతులు వెంటనే జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వారం రోజుల పాటు వరి రైతులు పంటలో చేపట్టాల్సిన చర్యలను ఆయన వివరించారు. 20 నుంచి 30 రోజుల దశలో ఉన్న వరి పంటలో కలుపు తీసిన అనంతరం పైపాటు ఎరువుగా ఎకరాకు 35 నుంచి 40 కిలోల యూరియా వేయాలి. వరి మడిలో నీరు లేకుండా తీసివేసి యూరియా చల్లాలి. యూరియా చల్లిన 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.

ఉల్లికోడు(గొట్టాల పురుగు):
తడి, పొడి వాతావరణ పరిస్థితుల వల్ల వరి పంటలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విజయమసూరి, సోనామసూరితో పాటు సన్నరకాల వరి రకాలలో ఉల్లికోడు ఆశించింది. వరి దుబ్బుల పిలకలు గొట్టాల వలే మారండంతో పాటు ఆకులు మాడి వెండి రంగు గొట్టాల రూపంలో తయారవుతాయి. ఇలా పంట కనిపిస్తే ఉల్లికోడు ఆశించినట్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలి.

మొగిపురుగు(కాండం తొలుచు పురుగు):
వరి దుబ్బులలోని పిలకలను లాగితే అలాగే సునాయసంగా ఊడి వస్తాయి. వరి ఆకులు ఇటుక రంగులోకి మారుతాయి. ఈ లక్షణాలను గమనించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. ఎకరం వరిపొలానికి 8 కిలోల కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు వేయాలి.

అధిక తేమతో వాడిపోతున్న పత్తి మొక్కలు..
ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పత్తి పంట 60 నుంచి 70 రోజుల వయసులో పూత, కాత దశలో ఉంది. 12 రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూమిలో తేమ ఎక్కువ అయింది. దీంతో తేమను భరించలేక పత్తి మొక్కలు వాడిపోయి చనిపోయే దశకు చేరుకుంటున్నాయి. తేమ వల్ల భూమిలోని పోషకాలను మొక్క తీసుకోలేక పోవడం వల్ల ఎరుపు రంగులోకి మారుతుంది. ఇలాంటి పరిస్థితులలో పత్తి పంటను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త సీతాలం మాలతి వివరించారు.

అధిక తేమ ప్రభావం...
ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల పత్తి పంటలో అధిక తేమ ఉంది. దీంతో చాలా ప్రాంతాల్లో పత్తి మొక్కలు తేమను భరించలేక ఆకుల వాడిపోయి చనిపోతున్నాయి. దీంతో రైతులు పూర్తిగా నష్టాల పాలు కావాల్సి వస్తుంది.

- వర్షాలు తగ్గు ముఖం పట్టగానే వాడిపోయిన పత్తి మొక్కల మొదళ్ల వద్ద లీటరు నీటికి 3గ్రాముల బ్లెటాక్స్ మందును కలిపి మొక్క మొదలు వద్ద వేరు తడిసేలా పోయాలి.
- వర్షం తగ్గగానే యూరియా కరిగేంత పదును ఉన్న సమయంలో కిలో యూరియాకు 3గ్రాముల సాఫ్ మందును కలిపి పైపాటుగా వేయాలి. ఇలా చేస్తే వేరుకుళ్లు నుంచి రక్షణ పొంది మొక్కలు చనిపోవు.
- అధిక తేమకారణంగా భూమిలోని పోషకాలను మొక్క తీసుకోలేదు. దీంతో ఆకులు ఎరుపు రంగుకు మారుతాయి. ఇలాంటి సమయంలో లీటరు నీటికి 10 గ్రాముల మల్టీకే గాని, 19-19-19 పొడి మందును కలిపి పత్తి మొక్కలపై పిచికారీ చేయాలి.


ఉల్లికోడు(గొట్టాలపురుగు) ఆశించిన వరిపంట


వరిపై మొగిపురుగు వాలిన దృశ్యం




కాండంతొలుచు పురుగు ఆశించిన వరి పంట, అధిక తేమ ప్రభావంతో వాడిపోతున్న పత్తి మొక్కలు

అంతరకృషి.. అత్యంత ఆవశ్యం..

అధిక తేమ పరిస్థితి నుంచి మొక్కలను త్వరగా కొలుకునేలా చేయడానికి పత్తిలో వీలైనంత మేరకు అంతరకృషి చేయాలి. ఎద్దులతో దుక్కిచేసి బోదె తోలడం కాని, మనుషులతో భూమిని కలుపుతీసినట్లు కదిలించడం గాని చేసినట్లయితే భూమి త్వరగా ఆరిపోయి మొక్కలకు సరిపడునంత ఆక్సీజన్‌ను మొక్కకు అందుతోంది.

కలుపునివారణ...

20 నుంచి 25 రోజుల వయసులో ఉన్న వరిలో నేరుగా కలుపు తీయడానికి కూలీల కొరత ఉంటే వరిలో గడ్డిజాతి మొక్కలతో పాటు, ఊద నివారణకు 10 లీటర్ల నీటికి 5 మిల్లీలీటర్ల తారక్ మందును గాని, నామినీగోల్డ్ మందును గాని గాలి లేని సమయంలో వరిపంటపై పిచికారీ చేయాలి. ఎకరాకు 100 మిల్లీలీటర్ల మందు సరిపోతోంది. పొలం చుట్టూ ఉన్న గట్లపై గడ్డి లేకుండా చూడాలి.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కఛ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుంటూరు
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
34.8/24.0
గరిష్ఠం కనిష్ఠం
31.6/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్




మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

కొత్త పెన్షన్ విధానం వద్దు...

- నిరసన బాటలో పలు ఉపాధ్యాయ సంఘాలు
- విజయవంతం చేయాలని పిలుపు

జనగామ అర్బన్: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలు ఉపాధ్యాయ సంఘాలు నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నాయి. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సామూహిక సెలవుకు సిద్ధపడుతున్నాయి. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం వివేకానంద సేవాసమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముసిని వేణుగోపాల్, తాటికొండ పంచాక్షరి మాట్లాడుతూ సెప్టెంబర్ 1న క్విట్ సీపీఎస్ సాధనకై నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనోజ్ కుమార్, నరహరి, నరేందర్, సీవీ ఎల్ఎన్ రెడ్డి, కోఠి, రమేష్, మల్లారెడ్డి, మహేందర్, మురళి, తిరుపతిరెరడ్డి, వీవీఆర్ ఆచార్యులు, దిలీప్, భూపాల్‌రెడ్డి, సిద్ధులు, యాదగిరి, పెద్దన్న, లలిత తదితరులు పాల్గొన్నారు.

చీకటి దినంగా పరిగణిస్తాం

సీపీఎస్ అమలైన సెప్టెంబర్ 1ని చీకటి దినంగా పరిగణిస్తామని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల మనోహర్, కేమిడి భాస్కర్ అన్నారు. రాష్ట్ర కార్యదర్శి శాగ కుమారస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.లింగయ్య, రాజు,రమేష్ పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానం అమలు చేయాలి

కొత్తపెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు అన్నారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. రామస్వామి, వీరన్న, తిరుపతిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, యస్. చక్రపాణి పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యమానికి మద్దతిస్తాం

ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి అన్నారు. సమావేశంలో జిల్లా శాఖఅధ్యక్షుడు తిరునగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్ల మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సూరిబాబు, విజయ్‌కుమార్, మల్లారెడ్డి, ప్రభాకర్, రమేష్, విజయ్‌పాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అంజయ్య, సత్యనారాయణ, బీకోజీ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ : వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘాల నాయకులు

ధర్నాను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు బుధవారం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు రాజు వెంకటేశ్వర్‌రావు, భిక్షపతి, సోమయ్య, శ్రీనివాస్, ఓంకారచారి, పద్మ, సుస్మితతో పాటు పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: సెప్టెంబర్ 1 నుంచి ఉపాధ్యాయులు తలపెట్టిన సామూహిక సెలవు ఉద్యమానికి టీఎస్ పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మండల శాఖ అధ్యక్షుడు కోమల్‌రెడ్డి తెలిపారు. మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రవన్‌కుమార్, పీఆర్‌టీయూ మండల సెక్రటరీ వంగా రఘు, జగన్‌మోహన్‌రెడ్డి, సుజాత, రాష్ట్ర, జిల్లా బాధ్యులు రాంచంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, దేవేదర్‌రెడ్డి, డాక్టర్‌రాజు, పుష్పలత, లక్ష్మన్‌బాబు, పాల్గొన్నారు.

ఐవీఎంఎస్ మహిళ అధ్యక్షురాలిగా రమ



రమను సన్మానిస్తున్న రాజ్యలక్ష్మీ

తరిగొప్పుల: అంతర్జాతీయ వైశ్య మహిళా సమాఖ్య జనగామ జిల్లా అధ్యక్షురాలిగా చొక్కారపు రమను నియమిస్తున్నట్లు ఐవీఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మీ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో గాంధీ విగ్రహ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించామన్నారు. ఐవీఎంఎస్ సంస్థ భ్రూణహత్యల నివారణ, బాలకార్మికుల నిర్మూలన, మహిళలకు ఉపాధి కల్పించడం, ఆర్యవైశ్య మహిళలను అభివృద్ధి దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షేమానికి వెయ్యి కోట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు భూమ కల్పన, బలభద్ర కల్పన, పీఆర్ఓ సరిత, కోఆర్డినేటర్ కృష్ణవేణి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జిడిగం భిక్షపతి, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

జనగామ అర్బన్: వినాయక నిమజ్జనాన్ని హిందువులు సంప్రదాయబద్ధంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి వాసు అన్నారు. పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన నిర్వహకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిమజ్జనం సమయంలో మత్తు పదార్థాలను సేవించవద్దని సూచించారు. మండపాల నిర్వహకులకు ఉచితంగా కండువాలు, టోపీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వైస్ చైర్మన్ నాగారపు వెంకట్, డీసీపీ వెంకన్న, ఏసీపీ పద్మనాభరెడ్డి, సీఐ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్ రెడ్డి, రవీందర్, బాలసిద్ధయ్య ప్రవీణ్, వీరేందర్, బాలనారాయణ పాల్గొన్నారు.

కలిసి పనిచేస్తేనే దేశప్రగతి సాధ్యం

జనగామ అర్బన్: అందరూ కలిసి పని చేస్తేనే దేశప్రగతి సాధ్యమని సామాజిక సమరసత వేదిక జాతీయ కన్వీనర్ శ్యాంప్రసాద్ అన్నారు. రిటైర్డ్ తహసీల్దార్ ఐలయ్య అధ్యక్షతన స్థానిక ఎస్‌పీఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏకత్వంలో భిన్నత్వం కలిగిన మన దేశంలో భాషలు, మతాలు కులాలు, ఆచార వ్యవహారాలు ఇలా ఎన్నో ఉన్నా లౌకిక రాజ్యంగా పేరు గాంచడం భారతీయుల ఖ్యాతిని చాటుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం స్వామి, కన్వీనర్ కీర్తి వీరేందర్, డాక్టర్ శశిధర్, రావుల ఉపేందర్, డాక్టర్ మహేష్, వేణు, బాలసిద్ధయ్య, సతీష్, సిద్ధారెడ్డి, వారణాసి స్వామి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కరెక్షన్ మూన్నాళ్ల ముచ్చటేనా !

ప్రారంభించిన మూడు రోజులకే నిలిచిన సేవలు

జనగామ: ఆధార్ తప్పు, ఒప్పులను సరిచేసుకునేందుకు పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో ప్రారంభించిన కరెక్షన్ కేంద్రం నిర్వహణ మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ప్రారంభించిన మూడు రోజులకే సేవలు నిలిచిపోయాయి. స్టాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో తాత్కాలికంగా సేవలకు స్వస్తి పలికారు. ప్రతి సేవకు ఆధార్‌తో అనుసంధానం తప్పనిసరి అయిన నేపథ్యంలో కరెక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. యూనిక్ ఐడెంటిఫికేషన్‌తో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా కరెక్షన్ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఆధార్‌లో పేరు, అడ్రస్, వయస్సుతో ఇతరత్రా సరి చేసుకునేందుకు జూలై 26న కరెక్షన్ కేంద్రాన్ని ప్రారంభించారు. మూడు రోజల పాటు 12 మంది కార్డులను సరి చేయడంతోనే సంతృప్తి చెందారు. సాఫ్ట్‌వేర్ సమస్యతో 30 రోజులుగా ఆధార్ కరెక్షన్ కేంద్రం పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజు పాటు పోస్టల్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పోస్టుమాస్టర్ సాంబశివరావు 'సాక్షి'తో మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ సమస్యతో ఆధార్ కరెక్షన్ సేవలు నిలిచి పోయాయయన్నారు. ఈ విషయాన్ని సంబంధిత సంస్థకు సమాచారాన్ని అందించడం జరిగిందన్నారు. త్వరలోనే సేవలను ప్రారంభిస్తామని చెప్పారు.



జనగామ హెడ్ పోస్టాఫీసు

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

- డీసీపీ తేజావత్ వెంకన్న
- జిల్లా కేంద్రంలోని నూనె షాపులపై దాడులు, పలు కేసుల నమోదు

జనగామ అర్బన్: ఆహార పదార్థాలను కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీ తేజావత్ వెంకన్న అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు డీసీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలు కిరాణం, పాన్‌షాప్, నూనె దుకాణాలపై బుధవారం దాడులు నిర్వహించారు. పోలీసులు 9 టీంలుగా ఏర్పడి 18 గుట్కాషాపుల్లో తనిఖీ నిర్వహించగా 13 షాపుల్లో రూ.12వేల విలువ చేసే గుట్కాలు లభించాయన్నారు. 13 మందిపై కేసులు నమోదు చేశామని, మూడు అయిల్ షాపుల్లో నిర్వహించిన దాడుల్లో 470 లీటర్ల విడి నూనెను పట్టుకున్నామని తెలిపారు. కిరాణం షాపులపై నిర్వహించిన దాడుల్లో రూ.4500 కల్తీ సరుకు దొరికిందన్నారు.ముగ్గురు నూనె వ్యాపారులపై కేసులు నమోదు చేశామని చెప్పారు. వీరందరిపై ఆహారపదార్థాల కల్తీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఫుడ్ఇన్స్‌పెక్టర్ రిపోర్టు ఆధారంగా ఎఫ్ఐఆర్‌లలో మార్పులు చేసి కేసులు పెడతామన్నారు. వినియోగదారులు ఐఎస్ఐ మార్కు కలిగి ఉన్న పదార్థాలనే కొనుగోలు చేయాలని కల్తీలపై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. నిందితుల పేర్లను త్వరలో వెల్లడిస్తామన్నారు. దాడుల్లో ఏసీపీ పద్మనాభరెడ్డి, సీఐలు శ్రీనివాస్, తిరుపతి, కరీముల్లాఖాన్, ఎస్సైలు రవీందర్, పరమేశ్వర్, రాజేష్‌నాయక్, వేణుగోపాల్, వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.



నూనె డబ్బాలను పరిశీలిస్తున్న డీసీపీ వెంకన్న

సంక్షిప్తం

జాగృతి విద్యార్థి జిల్లా కో కన్వీనర్‌గా దుర్గాప్రసాద్



దుర్గాప్రసాద్‌కు నియామకపత్రం అందజేస్తున్న గంగాధర్

జనగామ: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్‌గా ఎడ్ల దుర్గాప్రసాద్‌ను నియమిస్తున్నట్లు టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జాగృతి ఆశయ సాధన, సంస్కృతి సంప్రదాయాలను, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుటానని చెప్పారు.

నరేందర్‌కు మదర్‌థెరిస్సా అవార్డు



రోశయ్య చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నరేందర్

జనగామ: జిల్లా కేంద్రానికి చెందిన లోలకపూరి నరేందర్‌కు మదర్‌థెరిస్సా అవార్డు 2017 లభించింది. డ్రాయింగ్ టీచర్ నైపుణ్యానికి గాను హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూర్యచంద్ర సాంస్కృతిక, సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మాజీ సీఎం, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, బీసీ వెల్ఫేర్ నేషనల్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం సాయంత్రం అందుకున్నాడు. అవార్డు గ్రహీత నరేందర్ మాట్లాడుతూ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వై. రవీందర్‌రావు, ఎం.జయంత్ రెడ్డి, రఘుశ్రీ, శ్రీధర్, సునిత పాల్గొన్నారు.

టీజీవీపీ జిల్లా అధ్యక్షుడిగా రాకేష్



జనగామ: తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా బండి రాకేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ప్రశాంత్ అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా టీజీవీపీకి రాకేష్ సేవలను అందించారన్నారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు, నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, నాయకులు వినయ్, శేఖర్, పవన్, క్రాంతికుమార్, కౌశిక్, శివాజీ పాల్గొన్నారు.

లక్ష్యం ఒక్కటైనా వారు ఎంచుకున్న రంగాలు వేరు.. అంకితభావంతో ముందుకు వెళ్తున్న ఆ ఇద్దరికి వరుస అవార్డులు వరిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి.

ఆదర్శం.. అంకితభావం

సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శేఖర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి (ఫైల్)





- హరితహారం, ఉపాధి హామీ అమలులో విశేష కృషి
- రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న ప్రభుత్వ అధికారి శేఖర్‌రెడ్డి, రాజకీయ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : మొక్కలు నాటడమే కాదు..నాటిన మొక్కలను సంరక్షించాలి.. అప్పుడే భావితరాలకు ఉపయోగకరంగా ఉంటుం దని భావిస్తూ.. దానిని ఆచరిస్తూ.. పర్యావరణ హితమే తమ అభిమతంగా కష్టపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అడవుల సంరక్షణ, అభివృద్ధికి తమవంతు చేయూతనిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహా రం పథకం విజయవంతం కావడానికి కృషి చేస్తున్నారు. వా రే వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేత పెద్ది సు దర్శన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి హరితమిత్ర అవార్డులు రెండు సంవత్సరాలు లభించగా డీఆర్డీఓ శేఖర్‌రెడ్డికి గత సంవత్సరం జా తీయ స్థాయిలో ఉపాధిహామీ అవార్డును అందుకున్నారు. దీంతోపాటు హరితహారంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వలన హరితమిత్ర అవార్డులు పొందారు.

కోటి మొక్కలతో 'పెద్ది' రాష్ట్రంలో అగ్రస్థానం..

నర్సంపేట నియోజకవర్గంలో హరితహారం విజయవంతం చేయడానికి సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోటి మొక్కలను నాటించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచాడు. పోడు భూముల్లో హరితహారం కుల వృత్తులకు, రైతులకు ఉపయోగపడే పలు రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పీపుల్స్ రిప్రజెంటేటివ్ కేటగిరిలో సుదర్శన్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ది రాజిరెడ్డి, అమృతమ్మ దంపతుల కుమారుడైన పెద్ది డిగ్రీ పూర్తి చేసాడు. 1991లో యూత్ క్లబ్ అధ్యక్షుడిగా రాజకీయ అరంగేట్రం చేసి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగాడు. 2001లో నల్లబెల్లి జెడ్పీటీసీగా గెలుపొంది ప్రజాప్రతినిధిగా కొనసాగాడు. 2003 నుంచి 2013 వరకు 10 సంవత్సరాల కాలంపాటు ఉమ్మడి జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగి రాష్ట్ర ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా ముద్రపడింది. నియోజకవర్గంలో విలువైన మొక్కలను నాటించేందుకు ఆంధ్రాప్రాంతం నుంచి పలు రకాల మొక్కలను నియోజకవర్గానికి తెప్పించి సీఎం కేసీఆర్ చేత ప్రశంసలు పొందాడు.

'ఉపాధి'లో జాతీయ, హరితహారంలో స్టేట్ అవార్డులు..

డీఆర్డీఓ రూరల్ జిల్లా పీడీగా కొనసాగుతున్న ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి విధి నిర్వాహణలో అంకితభావం చూపిస్తూ ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తూ అవార్డులను సొంతం చేసుకుంటున్నాడు. నల్లగొండ జిల్లా బాపట్ల బావి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి కోటిరెడ్డి, లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శేఖర్‌రెడ్డి. 1968లో జన్మించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎంటెక్ పూర్తి చేసాడు. 1991లో అగ్రికల్చరల్ ఇంజనీర్‌గా రంగారెడ్డి జిల్లాలో ఉద్యోగం సంపాదించి ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. రూరల్ జిల్లా పీడీగా 2015 ఫిబ్రవరి 29న బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల్లో 2.55 కోట్ల మొక్కలను నాటించడమే కాకుండా వాటిని సంరక్షించడం బాధ్యతగా భావించాడు. దీంతో ఉద్యోగుల కేటగిరిలో హరిత మిత్రగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గతంలో 2015–16 సంవత్సరంలో ఉపాధిహామీలో రాష్ట్ర స్థాయిలో నేషనల్ అవార్డు వరించింది.

అవార్డుతో బాధ్యత పెరిగింది..



ప్రభుత్వం ఇచ్చిన హరిత మిత్ర అవార్డుతో విధి నిర్వహణలో మరింత బాధ్యత పెరిగింది. డివిజన్‌లో హరితహారం విజయవంతంగా నిర్వహించడం, అభివృద్ధిని గుర్తించి ప్రభుత్వం హరిత మిత్ర అవార్డు ఇచ్చింది. ఉద్యోగుల సహకారం తోటి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజల సహకారంతో హరితహారంలో ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాం. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని మొక్కలు నాటించి వనసంపదను అభివృద్ధి చేస్తాం.

– పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయీస్ చైర్మన్

సంతోషంగా ఉంది..



వన సంరక్షణకు చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హరితమిత్ర అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉంది. విధి నిర్వహణలో ప్రజలకు, ప్రకృతికి సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. అమ్మ జన్మనిస్తే..అడవి బతుకునిస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన హరితమిత్ర అవార్డు స్ఫూర్తితో అడవులను అభివృద్ధి చేయడానికి మరింత కృషి చేస్తా.

– ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి, డీఆర్డీఓ



'బొగత' లో విదేశీయుల ఆటా..పాటా

వాజేడు(భద్రాచలం): బొగత జలపాతం దేశ విదేశాల్లో అద్భుత జలపాతంగా పేరు గాంచింది. బుధవారం జలపాతానికి ఇద్దరు విదేశీయులు వచ్చారు. జలపాతం నీటిలో స్నానాలను చేసి ఆనందించారు. లండన్ నుంచి వచ్చిన వీరు బొగత జలపాతంలోని అందాలను వీక్షించి ఎంతో ఆహ్లాదాన్ని పొందారు.

షూటింగ్ సందడి

నటీనటులతో పాట చిత్రీకరణ



నీటిని మోసుకొస్తూ..



స్నానాలు చేస్తూ..



పాటను చిత్రీకరిస్తున్న దృశ్యం




బిందెలతో నీళ్లు తెస్తూ..

వాజేడు(భద్రాచలం): బొగత జలపాతం పర్యాటకులను కనువిందు చేయడమే కాదు.. సినిమా షూటింగ్‌లకు అడ్డాగా మారింది. బుధవారం వర్ధమాన నటీనటులతో ''సరోవరం'' సినిమాకు సంబంధించిన ఒక పాటను చిత్రీకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద గూడెంలో ఉండే పల్లె పడుచులకు సంబంధించిన పాటను చిత్రీకరించారు. బొగత జలపాతంలో స్నానాలు చేసి బిందెలతో నీటిని తెచ్చే సమయంలో పాటను చిత్రీకరించారు. ఈ సినిమాలో హీరోగా విశాల్, హీరోయిన్‌గా ప్రియాంక నటిస్తుండగా హీరోయిన్ ప్రియాంకతో పాటు కొంత మంది బృందంతో ఈ పాటను తీశారు. పాట చిత్రీకరణ జరుగుతున్నంతసేపు పర్యాటకులు షూటింగ్‌ను చూస్తుండిపోయారు. చిత్ర దర్శకుడు మారపల్లి సురేష్, నిర్మాత శైలజ, ఛత్రపతి ఫేం శేఖర్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలపాతం చాలా బాగుందని ఇక్కడ సరోవరం చిత్రానికి సంబంధించిన పాట చిత్రీకరించడం అదృష్టమన్నారు. ఇప్పటి వరకు 90 శాతం షూటింగ్ పూర్తైనట్లు తెలిపారు. జూలై 27న అనువంశీల ప్రేమకథ సినిమా పాట షూటింగ్‌ను కూడా ఇక్కడే చిత్రీకరించారు.


> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్ 'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

మంచి పరిశోధనలు గుర్తించాం

- న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌సీ గౌతమ్
- కేయూలో ముగిసిన పర్యటన
- నివేదిక ప్రతి కేయూ వీసీకి అందజేత



న్యాక్ పీర్ కమిటీ రూపొందించిన నివేదిక ప్రతిని కేయూ వీసీ సాయన్నకు అందజేస్తున్న చైర్మన్ వీసీ ప్రొఫెసర్ గౌతమ్


న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ గౌతమ్‌ను సన్మానిస్తున్న కేయూ వీసీ సాయన్న, రిజిస్ట్రార్ పురుషోత్తం

కేయూ క్యాంపస్: వెనకబడిన ప్రాంతంలో ఉన్న కేయూలో మంచి పరిశోధనలు జరగుతున్నాయన్నాదే గుర్తించామని, కేయూకు మంచి ఉజ్వల భవిష్యత్ ఉందని న్యాక్ పీఆర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌సీ గౌతమ్ చెప్పారు. బుధవారం చివరి రోజు సందర్భంగా తాము వివిధ విభాగాల సందర్శనర పరిశీలన సందర్భంగా విభాగాల అధిపతులు ప్రజెంటేషన్స్ ఎక్స్‌లెన్స్‌గా ఉన్నాయని అభినందించారు. సమస్యలను, లోపాలను అధిగమించేందుకు వీసీ నాయకత్వంలో కృషి చేయాలని సూచించారు. మూడు రోజులుగా అన్ని విభాగాలను న్యాక్ పీర్ కమిటీ బృందంగా మేము కూలంకషంగా పరిశీలించి నిష్పక్షపాతమైన నివేదికను రూపొందించామన్నారు. కేంద్ర ప్రభుత్వం, యూజీసీ వంటి సంస్థల నుంచి బాగా నిధులు కేయూకు వచ్చే దిశలోనే తాము రెఫర్ చేశామ ని వెల్లడించారు. నివేదిక ప్రతిని కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్నకు అందజేశామని ఆయన చెప్పారు. కేయూ ఇంటర్నల్ క్వాలిటీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.కృష్ణమాచారి మాట్లాడారు. సమావేశంలో న్యాక్ పీర్ కమిటీ సభ్యులు డాక్టర్ కన్హాయ్య ఆహూజా, డాక్టర్ ఏవీ సింగ్ మద్నావత్, ప్రొఫెసర్ హెచ్‌పి పాండే, ప్రొఫెసర్ సంజీవ్‌పురి, ప్రొఫెసర్ వైకే గుప్తా, కన్వీనర్ ప్రొఫెసర్ గౌతమ్ సన్యా, కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె పురుషోత్తమ్, ప్రిన్సి పాల్స్, డీన్స్, వి భా గాల అధిపతులు, పరిపాలనాధికారులు, ఉ ద్యోగులు పాల్గొన్నారు. న్యాక్ 'ఏ' గ్రేడ్ కలిగిన కేయూకు మళ్లీ న్యా క్ ఏ గ్రేడ్ వస్తుందా లేదా న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ వస్తుందా అనేది తెలియ లాంటే మరికొంతకా లం నిరీక్షణ తప్పదు. న్యాక్ టీం చైర్మన్ గౌతమ్ ఎగ్జిట్ మీటింగ్‌లో యూనివర్సిటీకి ఉ జ్వల భవిష్యత్తు ఉందని పరిశోధనలు బాగా జరగుతున్నాయని ప్రశంసించారు. అధ్యాపకులు, ఉద్యోగుల్లో మంచి గ్రేడ్ రానుందనేది చర్చగా మారింది.

న్యాక్ పీర్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

న్యాక్ పీర్ కమిటీ చైర్మన్ ఎస్‌సీ గౌతమ్‌ను బుధవారం క్యాంపస్‌లోని సెనేట్ హాల్‌లో కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న సన్మానించారు. శాలువా కప్పి పూలబొకే, మెమోంటోతో సత్కరించారు. అనంతరం క్యాంపస్‌లోని రాణిరుద్రమదేవి విగ్రహం వద్ద గ్రూప్ ఫొటో దిగారు.

ధాన్యానికి రికార్డు స్థాయి ధర

- క్వింటాలుకు రూ.2,525

కేసముద్రం(మహబూబాబాద్): కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం సన్నరకం పాత ధాన్యానికి (సాంబ) రికార్డు స్థాయిలో గరిష్ట ధర రూ.2,525 పలికింది. 2014 సెప్టెంబర్‌లో సన్నరకం ధాన్యానికి గరిష్టంగా రూ.2561 పలకగా తర్వాత రూ.2200 వరకు వచ్చింది. రెండు రోజుల క్రితం గరిష్ట ధర రూ. 2415, రూ. 2485 పలుకగా, బుధవారం ఏకంగా క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.2525, కనిష్ట ధర రూ.1651 పలికింది.

కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు జానారెడ్డి పరామర్శ


కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీఎల్పీ నేత జానారెడ్డి

వరంగల్: ప్రముఖ పారిశ్రామిక వేత్త అశోక్ హోటల్ అధినేత కృష్ణారెడ్డి మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వరంగల్‌కు వచ్చి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సౌలభ్యం కోసం నిజాం ప్రభుత్వ సమయంలో బస్సులు నడిపిన మహా వ్యక్తి అన్నారు. ఆయన వెంట నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీలు బలరాంనాయక్, రామసహాయం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు కట్ల శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, వరద రాజేశ్వర్‌రావులు ఉన్నారు.

ప్రజాఉద్యమాలపై అణచివేత వద్దు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పౌర హక్కుల సంఘం నాయకులు

హన్మకొండ: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం అణచివేత దోరణి వీడాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అనంతుల సురేష్, ప్రధాన కార్యదర్శి పెంట రమేశ్‌చందర్ డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాల అణచివేతపై సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో జరుగనున్న సదస్సుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం హన్మకొండలోని కాళోజీ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా అణచివేత సాధనంగా సెక్యులర్ భావాలను కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజారాం, దాడబోయిన రంజిత్, కోర్నేల్, సంజీవ్, జౌబాలి పాల్గొన్నారు.

ఏసీఓ వెంకన్నకు కన్నీటి వీడ్కోలు

నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ జనగామ జిల్లా అధ్యక్షుడు


మృతదేహంపై పూలమాల వేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్‌రాజ్

జనగామ: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మంగళవారం మృతి చెందిన జనగామ జిల్లా 'సాక్షి' ఏసీఓ బిసు వెంకన్నకు వరంగల్ ఆర్‌ఎం. రాంచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ నివాళులర్పించారు. మృతుడి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో బుధవారం నిర్వహించిన అంత్యక్రియల్లో వారు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ప్రకటించారు. పత్రికాభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంత్యక్రియల్లో సాక్షి ఏడీవీటీ, సర్క్యులేషన్ ఏసీఓ కిషన్, ఎస్‌ఆర్‌లు, జర్నలిస్టులు, ఏజెంట్లు, ప్రమోటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు యాదయ్య, లక్ష్మయ్య, అమృత్, ప్రవీణ్, ఉప్పలయ్య హాజరై వెంకన్నకు కన్నీటి వీడ్కోలు పలికారు.

వెంకన్న కుటుంబానికి 'పొన్నాల' పరామర్శ

సాక్షి, జనగామ: ప్రమాదవశాత్తు రైల్లో నుండి జారిపడి మృతి చెందిన 'సాక్షి' ఏసీఓ వెంకన్న కుటుంబాన్ని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో పరామర్శించారు. వెంకన్న తల్లిదండ్రులకు, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బీద కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఫోన్ చేసిన వారిలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఖాకీ వివాదంపై ఇంటెలిజెన్స్ ఆరా...!

- సీపీ సుధీర్‌బాబును కలిసిన బాధిత కుటుంబం
- దర్జాగా ప్రభుత్వ వాహన వినియోగం
- మొదటి నుంచీ వివాదాలే...

వరంగల్ క్రైం: నగరంలో ఓ మహిళా పోలీసుస్టేషన్‌కు చెందిన ఆ అధికారి మొదటి నుంచి వివాదాస్పదుడే. చాలా కాలం పోలీసు ప్రత్యక్ష విధులకు దూరంగా కమిషరేట్ కార్యాలయంలో కంట్రోల్‌రూంలో పనిచేశాడు. మహిళలకు రక్షణ కల్పించే స్టేషన్ అది. న్యాయంకోసం వచ్చిన మహిళలను లోబర్చుకొని, ఏర్పచుకున్న అక్రమ సంబంధంలో భాగంగా మంగళవారం ఆ అధికారి సొంత వాహనంలో ఓ మహిళతో హసన్‌పర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ వెంచర్‌కు వెళ్లాడు. బాధిత మహిళా కుటుంబ సభ్యులు ఆ కారును వెంబడించారు. ఇది గమనించిన ఆయన కారును రోడ్డు పక్కన మహిళతో సహా వదిలివేసి పరారయ్యాడు. ఈ క్రమంలో ఆయన్ని వెంబడించి దేహశుద్ధి చేసినట్లు తెలిసింది. ఆ తర్వాతనే బాధిత మహిళతో పాటు కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి కమిషనర్ సుధీర్ బాబును కలిసినట్లు తెలిసింది. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటానని సీపీ హామీ ఇచ్చినట్లు సమాచారం.

దర్జాగా వాహన వినియోగం...

పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఉన్నత అధికారులు సెలవుపై వెళ్లాలని ఆదేశించటంతో సెలవుల్లో ఉన్న వివాదాస్పద అధికారి దర్జాగా ప్రభుత్వ వాహనాన్ని వినియోగిస్తున్నాడు. ఇది ని బంధలకు విరుద్ధమని పోలీసు ఉన్నతాధికారులే ధ్రువీకరి స్తున్నారు. అయినప్పటికీ సెలవుల్లో వాహనంను వినియోగించటంపై సదరు అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఉన్నతాధికారులకు నివేదిక

వివాదాస్పదుడిగా పేరున్న ఆ అధికారి వ్యవహారంపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. సెలవుల్లో ఉన్నా దర్జాగా అతని అక్రమ కార్యకలాపాలు యథేచ్ఛగా సాగడం, అడ్డంగా మహిళతో దొరికిపోవటంతో వ్యవహారం మరోసారి సంచలనం సృష్టించింది. అధికారిపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- 9,10వ తేదీల్లో విలేకరులకు శిక్షణ తరగతులు
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ


మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

హన్మకొండ చౌరస్తా: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తాను అహర్నిషలు కృషి చేస్తానని ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ జర్నలిస్టు యూనియన్ చేయలేని అనేక సంక్షేమ కార్యక్రమాలను టీయూడబ్ల్యూజే చేసిందన్నారు. అందులో డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇప్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అక్రిడేషన్లు లేని జర్నలిస్టులకు సైతం హెల్త్‌కార్డులు అందిస్తామని చెప్పారు. కోర్టు వివాదంలో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల వివాదంపై తీర్పు రాగానే, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జర్నలిస్టులకు స్థలాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. విలేకరులకు వృత్తి నైపుణ్యం కోసం సెప్టెంబర్ 9,10 తేదీల్లో వరంగల్ లో శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కొండల్‌రావు, దుంపల పవన్, జి.వెంకట్, యాంసాని శ్రీనివాస్, గోకారపు శ్యాం, పిన్న శివకుమార్, శంకర్‌రావు, ఎన్.రావు, సాగర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

హన్మకొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంబడించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి మందకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణను వెంబడించిన సంఘటనపై కేసు నమోదై 45 రోజులు గడుస్తున్నా పోలీసులు దుండగులను అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేశ్ మాదిగ, నాయకులు వేల్పుల సూరన్న, సోదా రామకృష్ణ వాల్మీకి, మంద రాజు, రాజారపు భిక్షపతి, కరుణ, విజయ్, సదన్న, సురేందర్, వెంకటస్వామి, క్రిష్టఫర్, రాజు, పవన్, శివ, మహేందర్, బుర్రి సతీష్, కలకోట గిరి, సందెల సంపూర్ణ, త్రివేణి, మేడి శైలజ, సందెల తిరుమల పాల్గొన్నారు.

‘భగీరథ’ పనులపై కడియం అసహనం

పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం

- కాంట్రాక్ట్ ఏజెన్సీ తీరుపై మండిపాటు
- త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- నూతన సంవత్సర కానుకగా భగీరథ నీరు..
- వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం
- 10లోపు చెరువుల్లో చేపలు వేయాలని సూచన



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు

హన్మకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లాలో నత్త నడకన నడుస్తుందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అసహనం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారుల పనితీరు సరిగా లేదని మండిపడ్డారు. భగీరథ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ ఏజెన్సీల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎల్ఎండీ–వరంగల్ సెగ్మెంట్ పనులు చేస్తున్న జీవీకేఆర్ ఏజెన్సీ ప్రతినిధులు సరైన సమాధానం చెప్పకపోవడం, పనులు ఆలస్యం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మిషన్ భగీరథ, చేప పిల్లల పంపిణీ, రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, పథకాల అమలు పురోగతిపై బుధవారం హన్మకొండ నక్కలగుట్టలోని నందన గార్డెన్స్‌లో ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా భగీరథ పథకం చేపట్టిన స్ట్రక్చర్ల నిర్మాణం, పైప్‌లైన్లు, రైలు, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద పనులను ఐదు సెగ్మెంట్ల వారీగా జిల్లా కలెక్టర్లను, భగీరథ ఇంజనీర్లను, ఏజెన్సీలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ 2019లోపు ప్రతీ ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు అందించకపోతే ఓట్లు అడుగనని సవాల్ చేశారని గుర్తు చేశారు.

సమయ పాలన తెలియదా...

బుధవారం హన్మకొండ నందన గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పినా ఉదయం 10.50 వరకు అధికారులు రాకపోవడంపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన తెలియదా..? అంటూ అధికారులను ప్రశ్నించారు.

పనుల వేగవంతానికి కృషి..

మిషన్ భగీరథ ఇంజనీరింగ్ చీఫ్ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పనులు నెమ్మదిగా జరుగుతున్న చోట వాటిని వేగవంతం చేయడానికి, అనుకున్న సమయంలో పూర్తి చేయడానికి సంబంధిత ఏజెన్సీలతో సమావేశమై తగు ఆదేశాలిస్తానన్నారు. అలాగే పురాతన ట్యాంకులు తొలగించేందుకు, చర్యలు తీసుకుంటామని, ఇంటికి వచ్చే నల్లాలను వారి ప్రహరీ లోపలే ఉండేటట్లు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జనవరి నుంచి భగీరథ నీరు అందించాలి...

2019 జనవరి 1న నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. డిసెంబర్ మాసం లోగా పనులు పూర్తి అయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేసేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జనవరి మాసం నాటికి బల్క్ వాటర్ సప్లై చేసే విధంగా పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, చేపట్టిన పనుల పురోగతిపై, సమస్యల సాధనపై జిల్లా కలెక్టర్లు సంబంధిత ఇంజనీర్లతో వారానికి ఒకసారి సమీక్షించాలని సూచించారు. ఎమ్మెల్యేలు పదిహేను రోజులకోసారి సమీక్షించాలని, తాను ప్రతి నెల సమీక్షిస్తానని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో పర్యటించి అక్కడే సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ సురేందర్‌రెడ్డిని ఆదేశించారు. పాలేరు, ఎల్ఎండీ–వరంగల్, ఎల్ఎండీ–పరకాల సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలోని ఆవాసాలకు నీరందించే ఎల్ఎండీ–వరంగల్ సెగ్మెంట్ పనులపై కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో పాటు, భగీరథ ఎస్ఈ యేసురత్నం, ఈఈ ఆనంద్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మెట్రో సెగ్మెంట్‌లోను ఇంకా పనులు పూర్తి చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు వెళ్లి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ...

వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ మిషన్ భగీరథకు సంబంధించి పనుల వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అలాగే నియోజకవర్గ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనం తదుపరి, చెరువులను శుభ్రపరచి చేపపిల్లలను వదలాలని సూచించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నిశాఖల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, పాత పైపులను తొలగించి కొత్తవి వేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టి.రాజయ్య, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావులు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పురాతన ట్యాంకులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పాత ట్యాంకులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణం ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు ఎ.రమేష్ ఈ పథకం కింద చేయాల్సిన పనులపై పలు సూచనలు చేశారు.

రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలి..

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇప్పటికే రెవెన్యూ గ్రామాల్లో స్పష్టమైన టైటిల్ డీడ్ ఉన్న రైతుల వివరాలను ఎమ్మెల్యేలకు అందజేయాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని, సెప్టెంబర్ 10 నుంచి 14 వరకు కమిటీ సభ్యులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20018–19 సంవత్సరం నుంచి రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి అందించేందుకు ఈ కమిటీలు దోహదపడతాయన్నారు. రైతు సమన్వయ కమిటీల్లో రాజకీయాలకు అతీతంగా సభ్యులను ఎంపిక చేయాలని, వ్యవసాయంలో రాణిస్తున్న ఆదర్శ రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

ప్రజాప్రతినిధుల సహకారం ఉండాలి..

మిషన్ భగీరథ పనుల్లో క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను తొలగించేందుకు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ప్రభుత్వ విప్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి అయ్యేందుకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు పనుల్లో ఎక్కువగా గ్యాంగ్‌లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

నీరున్న ప్రతి చెరువులో చేప పిల్లలను వేయాలి...

జిల్లాలోని 50 శాతం నీరున్న ప్రతి చెరువులోను వచ్చే నెల 10వ తేదీలోగా చేప పిల్లలను వదిలే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. చేప పిల్లలు ఎదగడానికి కనీసం మూడు నెలలపాటు చెరువులో నీళ్లు ఉండాలని, దీన్ని దృష్టిలో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు.

ఏజెన్సీలను అప్రమత్తం చేస్తున్నాం..

వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులను పూర్తిస్థాయిలో త్వరిత గతిన గడువు తేదీలోగా పూర్తి చేసేందుకు సంబంధిత ఏజెన్సీలను అప్రమత్తం చేస్తున్నామని, జాతీయ రహదారి నుంచి పైపులైన్లు వెళ్లాల్సి ఉన్నందున కొంత జాప్యం జరుగుతుందన్నారు. జనగామ కలెక్టర్ దేవసేన మాట్లాడుతూ జిల్లాలో 628 హ్యాబిటేషన్లకు గాను 578 హ్యాబిటేషన్లకు బల్క్ వాటర్ సప్లై చేశామని, 22 స్ట్రక్చర్స్ నిర్మాణం పూర్తైందని 1409.88 కిలోమీటర్ల పైప్‌లైన్ల పనులు పూర్తి అయ్యాయని వివరించారు. రైతు సమన్వయ కమిటీకి సంబంధించి 191 రెవెన్యూ గ్రామాల్లో 1బి రికార్డులున్న 140621 రికార్డులకుగాను 80 శాతం సర్వే పూర్తి అయ్యిందని, కంప్యూటరైజేషన్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జి.పద్మ, ఎంపీ దయాకర్, శాసన మండలి సభ్యులు శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు శంకర్ నాయక్, రూరల్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, భూపాలపల్లి కలెక్టర్ మురళి, వ్యవసాయ, మత్స్యశాఖ, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురు ఏవోలకు అదనపు బాధ్యతలు

ఖమ్మం వ్యవసాయం: ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఏడుగురు వ్యవసాయాధికారులకు పొరుగు జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ డివిజన్లలో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలో నలుగురు సహాయ వ్యవసాయ సంచాలకులు, ముగ్గురు వ్యవసాయాధికారులకు పొరుగు జిల్లాల్లో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖమ్మంలోని రైతు శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు అంజమ్మను మహబూబాబాద్ జిల్లా గూడూరు వ్యవసాయ డివిజన్‌కు, మణిమాలను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు వ్యవసాయ డివిజన్‌కు, ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఏడీ శ్రీనివాస్‌రెడ్డిని సిరిసిల్ల రాజన్న జిల్లా ఎల్లారెడ్డిపేట వ్యవసాయ డివిజన్‌కు, ఖమ్మం జిల్లా భూసార పరీక్షా కేంద్రంలో పనిచేస్తున్న స్వరూపారాణిని వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ వ్యవసాయ డివిజన్‌లకు ఇన్‌చార్జిలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఖమ్మం రైతు శిక్షణ కేంద్రంలో వ్యవసాయాధికారులుగా పనిచేస్తున్న సీతారామిరెడ్డిని మహబూబాబాద్ జిల్లా గూడూరు డివిజన్ గంగారం మండలానికి, శ్రీనివాస్‌ను అదే డివిజన్‌లోని కొత్తగూడ మండలానికి, బీసీ ల్యాబ్‌లో పనిచేస్తున్న అనూషకు వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలానికి ఇన్‌చార్జి వ్యవసాయాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా.. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అధికారులను సుదూర ప్రాంతాల్లో అదనపు బాధ్యతలు అప్పగించటం పట్ల ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

4న కళాఉత్సవం- 2017

విద్యారణ్యపురి: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు హన్మకొండలోని ప్రభుత్వం డైట్ కళాశాలలో సెప్టెంబర్ 4న కళా ఉత్సవం -2017ను నిర్వహించనున్నట్లు వరంగల్ అర్బన్ డీఈఓ ఎస్. శ్రీనివాస చారి, నోడల్ అధికారి డైట్ కళాశాల ప్రిన్సిపాల్ వి. రవికుమార్‌లు తెలిపారు. బుధవారం కళాఉత్సవం నిర్వాహణ పోటీల ఏర్పాటుపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ‘ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్’ అనే నినాదంతో సంగీతం, నృత్యం, నాటికలు, దృశ్యకళ, పేయింటింగ్, శిల్పం క్రాఫ్ట్‌లతో 8 మంది విద్యార్థుల బృందంతో పోటీలుంటాయన్నారు. ఆసక్తి గల వారు పాఠశాల నుంచి సెప్టెంబర్ 1లోగా ఎంట్రీలు పంపుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9959025730 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ : జయ జానకి నాయక
దేవీ : లై
స్వర్ణకళామందిర్ : అర్జున్‌రెడ్డి

వైద్య సమాచారం

జనగామ: ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ ఉదయం 9 నుంచి మ రుసటి రోజు ఉదయం 9గంటల వరకు అందుబాటులో ఉంటారని ఏరియా ఆస్పత్రి సూపరింటెం డెంట్ జగదీశ్వర్ తెలిపారు.

లోకల్ వాయిస్

కంచె ఏర్పాటు చేయాలి



జనగామ అర్బన్: జనగామ బాణపురం రైల్వే ట్రాక్ పక్కన ప్రహరీ గానీ కంచెను గానీ ఏర్పాటు చేయాలి. ట్రాక్‌ను ఆనుకొని నివాసగృహాలు ఉన్నాయి. చిన్నపిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.

– కూతాడి ప్రభాకర్, బీరప్పగడ్డ, జనగామ

మొక్కలను పరిరక్షించాలి



జనగామ అర్బన్: హరితహారంలో నాటిన మొక్కలను పరిరక్షించాలి. కొన్ని చోట్ల మొక్కలకు నీరు పోయక పోవడంతో ఎండిపోయే దశకు చేరుకున్నాయి.

– దొడుక ఆంజనేయులు, జనగామ

రైతు సంక్షేమానికే అధిక ప్రాధాన్యం

బచ్చన్నపేట: తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం ఇస్తుందని టీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి ఇర్రి రమణారెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రైతును రాజుగా చేసేందుకు రైతులకు భాగస్వాములను చేసేందుకు ఈ కమిటీలు వేస్తుందని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సుగుణప్రభాకర్, నరేందర్, షబ్బీర్, సిద్దులు, బాపురెడ్డి, సిద్దేశ్వర్‌లు పాల్గొన్నారు.

రమేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

బచ్చన్నపేట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వస్తం రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎంపీపీ వస్తం మహేష్ అన్నారు. బుధవారం రమేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బేడ బుడిగ జంగాల యూత్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సారంగపాణి, ఎస్.భీమయ్య, సత్తయ్య, బంగారు, మధుప్రసాద్ ,రవీందర్ లక్ష్మీనారాయణ, సారయ్య, మహేందర్, సుధాకర్, దశరథ, రమేష్, అయిలయ్య ఉన్నారు.



ఇళ్ల మధ్య మురుగుకాల్వ

జనగామ అర్బన్ : పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ఇళ్ల మధ్య మురుగు కాల్వ ఉండడంతో కాలనీవాసులకు దుర్వాసన వెదజల్లుతుంది. కాల్వలో దోమలు, పందులతో ఇబ్బందులు పడుతున్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

జనగామ: తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఆయా గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో రైతు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల ద్వారానే రైతులకు రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 57 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాల్దె సిద్దిలింగం, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి , ఎంపీపీ యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు కలింగరాజు, నాయకులు ఏబేలు, భిక్షపతి, శ్రీనివాస్‌గౌడ్, రవి, సుధాకర్ రెడ్డి, లెనిన్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే



జనగామ: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని అబ్దుల్‌నాగారానికి చెందిన బైరగోని వెంకటరాజం రూ.15,550, నర్సాపూర్‌కు చెందిన బెల్లం సత్తవ్వ రూ.16 వేల చెక్కులను అందజేశారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, ఎంపీటీసీ అనితారాజేశ్వర్ గౌడ్, సర్పంచ్‌లు సిద్దిని మహిపాల్, నాం బాలయ్య, ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

జనగామ అర్బన్:

సాక్షరభారత్ కోఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమతో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం ఎలాంటి భద్రత లేకుండా తమను చిన్నచూపు చూస్తుందన్నారు. సమస్యలతో కూడిన వినతి ప్రతాన్ని మండల ప్రజాపరిషత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోగుల చంద్రారెడ్డి, మాసారపు యాకుబ్, విజయ్‌కుమార్, ప్రేమలత, ఉప్పలయ్య, పరుశరాములు, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో...

నర్మెట: మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టిన కో ఆర్డినేటర్లు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్‌కు బుధవారం అందజేశారు. కో ఆర్డినేటర్ల జిల్లా ఉపాధ్యక్షుడు నాగపురి రాజు, మండల కోఆర్డినేటర్ సింగారపు భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమార్, జోసెఫ్, లత, విజయ్‌కుమార్, మంజుల, వాణి, నాగేశ్వర్ మోహన్ పాల్గొన్నారు. కాగా పంచాయతీ కార్యదర్శులు



నర్మెట: దీక్షలో పాల్గొన్న కో ఆర్డినేటర్లు

సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరవేస్తూ వెట్టిచాకిరి చేస్తున్న సాక్షర భారత్ కో ఆర్డినేటర్లకు వేతనాలు పెంచాలని నిరవధిక దీక్ష చేపట్టారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలో మండల కోఆర్డినేటర్ వేముల సుజాత మాట్లాడారు. డిమాండ్లను నెరవేర్చే వరకు ఈ దీక్షలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాపయ్య, శ్రీనివాస్, రాజమణి, సత్యలక్ష్మి, మమత, హరికృష్ణ, కవిత పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ భగవాన్‌నాయక్

తరిగొప్పుల: రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ సకల సదుపాయాలు కల్పిస్తుందని ఎంఈఓ భగవాన్ నాయక్ అన్నారు. మండలకేంద్రంలో నూతనంగా ఏర్పడిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికి 80 సీట్లకు 52 అడ్మిషనల పూర్తయ్యాయని ఇంకా 28 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం మొగిలిచర్ల చంద్రమౌళి, కేజీబీవీ ఇన్‌చార్జి స్వప్న, సీఆర్‌పీ మధు, రజిత, హేమలత, స్పందన, అరుణజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.


పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాంరెడ్డి

జనగామ అర్బన్: ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమాలు నిర్వహించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఇప్ప రాంరెడ్డి అన్నారు. సమావేశంలో బి.జగ్గారెడ్డి, యాదయ్య, రాములు, దివాకర్‌రెడ్డి, సోమనారాయణ, కళావతి, అంజనేయులు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



మహ్మద్ హసీం
అంశం : మరుగుదొడ్ల
ఎంపీడీఓ, జనగామ



జనగామ అర్బన్ :

ప్రశ్న: గ్రామాల సందర్శన ఎందుకు చేపట్టారు?
జవాబు: గ్రామాల్లో హరితహారం కార్యక్రమంతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలన నిమిత్తం చేపట్టాం.
ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని గ్రామాలు సందర్శించారు?
జవాబు: మండలంలోని 18 గ్రామాలను రెండుసార్లు సందర్శించడం పూర్తయింది. మరో మారు కూడా సందర్శిస్తాం.
ప్రశ్న: 18 గ్రామాల్లో ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు ?
జవాబు: ఇప్పటి వరకు 1700 పూర్తయ్యాయి. టార్గెట్ 2748. ప్రారంభం కానివి 100 వరకు ఉన్నాయి?
ప్రశ్న: నిర్మించుకున్న వారికి బిల్లులు చెల్లించారా?
జవాబు: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణానికి దాదాపు రూ.1.35 కోట్లు మంజూరు కాగా ఆన్‌లైన్ చెల్లింపులు జరిపాం.
ప్రశ్న: హరితహారం కార్యక్రమం ఎంత వరకు పూర్తయింది?
జవాబు: 60 శాతం పూర్తయింది. ఇప్పటి వరకు 3,97,418 మొక్కలు నాటారు. లక్ష్యం 7 లక్షల 20 వేల మొక్కలు నాటాలి.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?

ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజినీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోద్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మొంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతీహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామిని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హిందూషాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరి

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిల నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోద్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛందేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గ్రహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అస్సాం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్టులు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు $4\times4=16$. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు $2\times6=12$ వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు $1\times7=7$. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. $\frac{1}{2}\times10=5$.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

1 . man maThe BankindgOmbeligsible to issue CP.
reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set uWho7among the follow
the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing caWho8among the follo
issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanAces per the latest audite
sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensagistrationfor GST?
exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorAitys per
Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 wiCurrency note of Rs.
have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms aWhich of the following
used for Acknowledgement of

Bank POs, Clerks Special

G .

a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARD the fourth letter in PA
per isthe 'P' the existing denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 registra-
tion certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion
CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-
Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 our-year
business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

16 f the US
Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

17 orporat-
ion India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Saksham
c) Swadhan d) Shakthi
e) Pradhan

18 rdinance
amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log

b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔరా!


డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

దరఖాస్తు గడువు నేటితో పూర్తి

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్ లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగల గడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇం గ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీ రియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి కి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం॥ల నుంచి 7-00 గం॥ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో
లేదా sakshiedge@gmail.comకు మెయిల్ చేయొచ్చు.

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road,
Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1,
Near S.R. Womens Degree College, Hanamkonda.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

నేడు శిక్షణ తరగతుల ప్రారంభం

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆసక్తి గల మహిళలు నేరుగా శిక్షణ కేంద్రం వద్ద డబ్బులు చెల్లించి తరగతులకు హాజరుకావొచ్చు. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.



రెడీ వన్.. టు.. త్రీ..

జనగామ పట్టణంలోని చౌరస్తాలో బుధవారం ఓ కోతి సందడి చేసింది. స్టూడియో ఫొటోగ్రాఫర్ నేలపై పెట్టిన కెమెరాలో తన ముఖాన్ని తనివితీరా చూసుకుంది. షూట్ రెడీ అంటూ సంకేతాలు ఇచ్చింది. ఈ దృశ్యాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు.

– గోవర్ధనం వేణుగోపాల్, సాక్షి ఫొటోగ్రాఫర్ జనగామ

క్రీడా స్ఫూర్తిని చాటాలి

- కలెక్టర్ శ్రీదేవసేన
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ: క్రీడాకారులు పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకుని తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటూ క్రీడాస్ఫూర్తిని చాటాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని జనగామలోని మినీ స్టేడియంలో బుధవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆటల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచేవారికి మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు మానసిక, శారీరకోల్లాసానికి దోహదపడుతాయన్నారు. అనంతరం కలెక్టర్.. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నరేందర్‌గౌడ్, జి. మనోజ్‌కుమార్, ఎండీ. కుద్దుస్, పి.అశోక్, నర్సిరెడ్డి, అమర్, సమ్మయ్య, చంద్రశేఖర్, రవికుమార్, దిలీప్, రమేష్, యాదిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళలను పరిరక్షించుకోవాలి

జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ యాదయ్య

జనగామ అర్బన్: సమాజంలో కనుమరుగవుతున్న జానపద కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య అన్నారు. రాష్ట్ర పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్‌సీఈఆర్‌టీ) జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి జానపద నృత్యపోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యతో పాటు కళలపై ఆసక్తి పెంచుకుని రాణించాలని విద్యార్థులను కోరారు. మన సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆట, పాట, మాట, కథలు వ్యక్తిత్వ వికాసానికి ఉపకరిస్తాయన్నారు. కాగా, నృత్య పోటీల్లో 15 పాఠశాలల 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ గౌసియాబేగం, అమ్జద్‌అలీ, రత్నాకర్‌రెడ్డి, నవీన్, అశోక్, మల్రెడ్డి, శోభన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి
- జనగామ డీసీపీ తేజావత్ వెంకన్న



వినాయకుడికి పూజలు చేస్తున్న డీసీపీ వెంకన్న

పాలకుర్తి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని డీసీపీ తేజావత్ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో విఘ్నేశ్వర పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. కష్టపడి చదివిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ కరుణా సాగర్‌రెడ్డి, ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెన్నూరు వెంకటేశ్వర్లు, సింగా వెంకటరాజు, రేపాల అశోక్, కాటబత్తిని రమేష్, సూర్యప్రకాష్, మామిండ్ల సోంమల్లు, నాగేశ్వర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన డీసీపీ

మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను డీసీపీ వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. చెరువుల వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



నరకప్రాయంగా మల్లంపల్లి వీధులు



పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని వీధులు నరక ప్రాయంగా మారాయి. గ్రామంలోని బీసీ కాలనీ మట్టి దారులు పూర్తిగా బురదతో నిండిపోయాయి. చిన్నపాటి వానకే చిత్తడిగా మారుతున్నాయి. అధికారులు దృష్టి సారించి సీసీ రోడ్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

న్యూస్ బాక్స్

విద్యార్థులకు 'రుబెల్లా' టీకాలు

పెద్దవంగర: మండల పరిధిలోని అవుతాపురం ఉన్నత, ప్రాథమిక, అంగన్ కేంద్రాల్లో బుధవారం స్థానిక వైద్య సిబ్బంది దాదాపు 380 మంది విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఈ టీకాలు వేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పలమ్మ, ఉప సర్పంచ్ అశోక్, హెచ్ ఎం భిక్షపతి, హెల్త్ సూపర్ వైజర్ అనంత లక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ గడువు పొడిగింపు

కొడకండ్ల: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ద్వారా ఓపెన్ డిగ్రీలో ప్రవేశ గడువును పొడిగించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం రూ.2150, ద్వితీయ, తృతీయ సంవత్సరాల వారు రూ.2 వేలు మీసేవలో సెప్టెంబర్ 7 వరకు చెల్లించి కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

దేవరుప్పుల: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు జీవనోపాధి కల్పించేందుకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద ఉచితంగా ఉపాధికోర్సుల్లో శిక్షణ ఇస్తారని ఎంపీడీఓ ఉమామహేశ్వర్ తెలిపారు. డీఆర్‌డీఏ అనుసంధానంగా ఎంప్లాయిమెంటు జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ద్వారా 18- 25 ఏళ్ల వయస్సు ఉండి పదో తరగతి ఉత్తీర్ణులై ఉంటే కంప్యూటర్, కమ్యూనికేటివ్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ బాడీ లాంగ్వేజ్, ఇంటర్వ్యూ స్కిల్స్ అండ్ వర్క్ రెడినెస్ మాడ్యూల్ విభాగాల్లో ఉచిత భోజన వసతి కల్పించి శిక్షణ ఇస్తారన్నారు. పూర్తి వివరాలకు 9908301012, 9515876095, 9908763611 నంబర్లను సంప్రదించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు వృథాయేనా?



జమస్థాన్‌పురం గ్రామ సమీపంలో వర్షపు నీటితో ఉన్న స్టోరేజీ రిజర్వ్‌డ్




నీటిని ఫిల్టర్ చేసే ట్యాంకు

- రూ.13 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మట్టిపాలు
- ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు

తొర్రూరు: కలుషితమైన నీరు తాగి అనేక వ్యాధుల బారిన పడుతున్న ఈ ప్రాంతంలోని ప్రజలను రక్షించేందుకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో తొర్రూరు మండలంలోని జమస్థాపురం గ్రామ సమీపంలో నిర్మించిన డీఫ్లోరైడ్ ప్రాజెక్టు వృథాగా మిగిలిపోతుంది. ఈ ప్రాజెక్టును 2008వ సంవత్సరంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.13 కోట్ల నిధులు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి మంజూరు చేశాడు. అయితే పక్కనే ఉన్న ఆకేరు వాగుకు చెక్‌డ్యామ్ నిర్మించి, వర్ష కాలంలో వాగు ప్రవహిస్తున్న సమయంలో నీటిని పంపుసెట్ల ద్వారా ఓహెచ్ బీఆర్ రిజర్వుడ్‌లో స్టోరేజీ చేసి, మరో పంపుసెట్ల నుంచి ఎస్ఎస్ ట్యాంక్‌కు సరఫరా చేసి, ఆ నీటిని ఫిల్టర్ చేసిన తర్వాత అక్కడి నుంచి పైపు లైన్ల ద్వారా మండల ప్రజలకు సరఫరా చేయవలసి ఉంది.

గత తొమ్మిది ఏళ్లుగా డీఫ్లోరైడ్ ప్రాజెక్టు పనులు నత్తనడకనే కొనసాగుతూ, మధ్యలోనే పనులన్నీ నిలిచిపోయి ఉన్నాయి. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు ఏళ్ల తరబడి నడుస్తున్నప్పటికీ ప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వమైన స్పందించి కోట్లాది నిధులతో నిర్మించిన ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రూ.కోట్లు మట్టిపాలు చేశారు



ప్రాజెక్టును నిర్మించి వృథాగా ఉంచి కోట్ల రూపాయాలు మట్టిపాలు చేశారు. మండల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని నిర్మించి, ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. నిర్మించిన ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచకుండా చూడలి.

- ఈదునూరి బ్రహ్మయ్య , ఖానాపురం

మిషన్ భగీరథకు అప్పగించే అవకాశం ఉంది



జమస్థాపురంలో నిర్మించిన డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టును మిషన్ భగీరథకు ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం చేపడుతున్న మిషన్ భగీరథ కార్యక్రమానికి అనుసంధానం చేసేందుకు నివేదికలు కూడా పంపించాం.

- వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

'విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు'



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ జయచందర్‌రెడ్డి

గుండాల: విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని జనగామ జిల్లా డీఆర్‌డీఓ జయచందర్‌రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీలకు పని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌ల నిర్లక్ష్యం వల్ల నీరుగారతుందని మండలంలోని మెజారిటీ గ్రామాలలో పని దినాల సంఖ్య ఎందుకు తగ్గిందని ఆయన ప్రశ్నించారు. ఉపాది కూలీలకు పని కల్పించడంతో పాటు హరితహారం కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి ప్రధాన పాత్ర పోషించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పరుశురాములు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీలు

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో పోలీసుల పలు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ చేరాలు, ఎస్సై రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి బైక్ వాహనాపుదారులు హెల్‌మెంట్, లైసెన్స్, కాగితాలు లేకుండా వాహనాలను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పత్తిని కాపాడుకుంటే దిగుబడి



పెసర పంటను పరిశీలిస్తున్న ఏఓ వెంకన్న

తొర్రూరు రూరల్: చీడపీడల నుంచి పత్తిని కాపాడుకుంటేనే అధిక దిగుబడి సాధ్యమని మండల వ్యవసాయాధికారి బానోతు వెంకన్న తెలిపారు. బుధవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో పెసర, పత్తి పంటలను వ్యవసాయ బృందం పరిశీలించింది. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా సాగు చేసిన పెసర పంటను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఓ వెంకన్న మాట్లాడుతూ పత్తిలో రసం పీల్చు పురుగు నివారణకు, పంటలో బోరాన్ లోపాన్ని అధిగమించేందుకు 1.5 గ్రాముల ఎసిఫేట్ మందును, ఒక గ్రామ్ బోరాన్ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఇలా వారంలో రెండు సార్లు పిచికారి చేస్తే పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ అరవింద్, భరత్, రైతులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆయాను నియమించాలి



తొర్రూరు రూరల్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీప అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా లేదు. కేంద్రం సమీపంలోనే ప్రధాన రహదారి ఉంది. పిల్లల శ్రేయస్సు దృష్ట్యా ఆయాను నియమించాలి.

- జె.లలిత, తొర్రూరు

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



తొర్రూరు: డివిజన్ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్‌ను మరింత విస్తరింప చేయాలి. పట్టణంలో రోజు రోజుకు ప్రజల రద్దీ పెరిగిపోతోంది. దీంతో పాల కేంద్రం నుంచి దుబ్బతండా వరకు లైటింగ్ ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

- గడ్డల రమేష్, తొర్రూరు



మన పాలకుర్తి
సాక్షి
జనగామ
గురువారం । ఆగస్టు । 31 । 2017

వేతనాలు పెంచాలి

పాలకుర్తి టౌన్: తమ సమస్యలు పరిష్కారం కోరుతూ సాక్షర భారతి కోఆర్డినేటర్లు నిరవధిక సమ్మెను బుధవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్రారంభమైన శిబిరంలో సాక్షరభారతి జిల్లా కోఆర్డినేటర్ జిల్లా అధ్యక్షుడు సలేంద్ర సోమన్న మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. మండల, గ్రామ కోఆర్డినేటర్ల వేతనాలు పెంచాలన్నారు. శైలజ, నజ్మా, స్వప్న, ఉప్పలయ్య, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: గత ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న సాక్షర భారత్ కోర్డినేటర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె రెండోవ రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ కర్నె సోమయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లుకు అందించారు. అనంతరం మండల కోర్డినేటర్ మాలోతు రాజారాం మాట్లాడారు. కార్యక్రమంలో సంతోష్, దామోదర్, శ్రీనివాస్, ప్రసాద్, వెంకన్న, సరస్వతి పాల్గొన్నారు.

కొడకండ్ల: సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల వేతనాలు పెంచుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ వాంకుడోత్ బాలాజీనాయక్ కోరారు. బుధవారం తమ సమస్యల సాధన కోసం చేపడుతున్న సమ్మె నోటీస్‌ను ఇన్‌చార్జి ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్‌లకు అందజేశారు.

4న మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 4న మండల స్థాయి క్రీడాకారుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ శాంతకుమార్, పీఈటీలు బండారి సైదులు, మల్లయ్యలు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి 14 సంవత్సరాలు, 17 సంవత్సరాల విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకొని వచ్చి ఈ పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు.

'మన ఊరు మన భూమి'ని సద్వినియోగం చేసుకోవాలి

గుండాల: రెవెన్యూ రికార్డుల సవరణ కోసం ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన భూమి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ స్వప్న కోరారు. బుధవారం సుద్దాల గ్రామంలో జరిగిన మన ఊరు మన భూమి కార్యక్రమంలో పాల్గొని భూ రికార్డులను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే నంబర్‌లో ఒకరు కబ్జాలో మరోకరు ఉండి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందని ఆమె చెప్పారు. వీఆర్‌వోలు శ్రీనువాస్ యాదయ్య, యాదగిరి రావు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

విద్యుత్ మీటర్లను సద్వినియోగం చేసుకోవాలి



శ్రీధరాచారి, విద్యుత్‌శాఖ డీఈ, తొర్రూరు

తొర్రూరు: వినియోగదారులకు రూ.125కే ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్ మీటర్లను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ డీఈ శ్రీధరాచారి అన్నారు.

ప్రశ్న: ఏ వర్గానికి చెందిన వారికి ఇస్తున్నారు?

జవాబు: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల ప్రజలకు ఇస్తున్నాం.

ప్రశ్న: దరఖాస్తులు ఎక్కడ చేసుకోవాలి?

జవాబు: విద్యుత్ మీటర్ కావలసిన ప్రతి వినియోగదారుడు మీసేవ కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలి.

ప్రశ్న: ఇప్పటికీ ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జవాబు: వినియోగదారుల నుంచి మీటర్లు కావాలని 530 వచ్చాయి.

కాకతీయులు మెచ్చిన బైండ్ల కళ!

తొర్రూరు రూరల్: కాకతీయ రాజులు మెచ్చిన బైండ్ల కళారూపానికి ఆదరణ కొరవడింది. తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల తో పలు మండలాల్లో బైండ్ల కళాకారులు దయనీయ జీవనం గడుపుతున్నారు. గ్రామీణ దేవతారాధన చేసే కళాకారులకు కేంద్ర ప్రభుత్వ పించన్లు వర్తింపజేయాలని బైండ్ల కులస్తులు కోరుతున్నారు.



గణేష్ ఉత్సవాల్లో మహా అన్నదానం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని పలు వినాయక మండపాల్లో అన్నదానం, క్విజ్, కుంకుమార్చన పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో గుడివాడలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి, ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ మండల నాయకులు వీరమనేని యాకాంతరావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బుచ్చిరాములు, యాకయ్య, సంతోష్, శోభన్‌బాబు, హరీష్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు..

గుడివాడ చౌరస్తాలో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

గుండాల: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని సుద్దాల మండల కేంద్రంలో ముదిరాజ్‌లు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుద్దాలలో అన్నదాతలు అండెం యాదిరెడ్డి, రాజిరెడ్డి, సోమిరెడ్డి, కిష్టయ్య గౌడ్ లు అన్నదానం చేయగా మాజీ ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకటిరెడ్డి, మధు, సాయి కిరణ్, దన్‌రాజ్, సులోచన, పిచ్చిరెడ్డి, పున్నమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: ఆయా సామాజిక వర్గాల అనుబంధమైన దేవుళ్ల ఆధ్యాత్మిక చింతనతో శాంతి సమాజం తయారవుతుందని తహసీల్దార్ బైరు వీరాస్వామి అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద యువకులు ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో దయాకర్, మానసింగ్, బిక్షపతి, యాదగిరి, నరేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి: పూజల్లో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి

తొర్రూరు: డివిజన్ కేంద్రంలో ప్రతిష్ఠించిన గణపతుల వద్ద నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం పట్టణంలోని మహాత్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ కర్నె సోమయ్య, సర్పంచ్ ధారావత్ రాజేష్‌నాయక్, ఉప సర్పంచ్ దొంగరి రేవతిశంకర్ ప్రారంభించగా, మోటర్ ఓనర్స్‌అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ చేరాలు ప్రారంభించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పెద్దవంగర: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిందని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ మండలంలోని చిట్యాల ఉపాధ్యాయులు సామూహిక సెలవుకు సంబంధించిన ముందస్తు సెలవు పత్రాలను పాఠశాల హెచ్ఎం పూల రవికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శీలం సోమయ్య, గుర్రం శేఖర్, చింతల సురేష్, అంజనేయులు, శంకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

దేవరుప్పుల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపట్ల పాలక వర్గాల వివక్షత తగదని టీపీఎస్‌ఈఏ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి రాజు అన్నారు. బుధవారం చిన్నమడూరు హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం అనంతరం సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో తలపెట్టిన ఆందోళన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విఠల్‌రెడ్డి, జీవరత్నం, సత్యనారాయణ, అంజయ్య, సోమన్న, శేఖర్, రంజిత్, నాగరాజు, కిరణ్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేవరకు ఉద్యమం ఆగదని ఉపాధ్యాయ సంఘాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు అన్నారు. వచ్చేనెల 1న చేపట్టనున్న సామూహిక సెలవు పెట్టి నిరసన తెలిపేందుకు చేపట్టిన కార్యక్రమానికి మద్దతుగా ఆయా ఉపాధ్యాయ సంఘాలు, పంచాయతీ కార్యదర్శులు సంబంధితశాఖ అధికారులకు వినతిపత్రాలను బుధవారం అందించారు.



పెద్దవంగర: చిట్యాల హెచ్ఎంకు సెలవు పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

వెండితెర



తొర్రూరు సినిమాలు

వెంకటేశ్వర: ఫిదా – 8978044593

రామకృష్ణ: నేనేరాజు నేనేమంత్రి – 9440480076

అశ్విని: జయ జానకి నాయక– 9848005216

పాలకుర్తి: తిరుమల పిక్చర్ ప్యాలెస్– నేనేరాజు నేనేమంత్రి – 9676062114

ఇసుక రవాణాను నిషేధించాలి

దేవరుప్పుల: భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడే ఇసుకను వాగు పరివాహక ప్రాంతాల్లో నిషేధించాలని కడవెండి గ్రామ పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట ఆందోళన చేసి తహసీల్దారు బైరు వీరాస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి బిల్లా తిరుపతిరెడ్డి, సర్పంచ్ సుడిగెల హన్మంతు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఇసుక మాఫియాలు కన్నేసినా ఇక్కడ వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాపాడుకున్నామని, కేవలం స్థానిక అవసరాలకే తప్ప మండలేతర ప్రాంతాలకు విచ్చలవిడిగా ఇచ్చే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ది రవీందర్, యాదగిరి, వెంకటయ్య, కుమార్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించాలి

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల వెనుక ఉన్న కాలనీలో కుక్కల బెడదను నివారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. 20 దాకా కుక్కలు స్వైరవిహారం చేస్తూ కరుస్తుండటంతో భయాందోళనలతో గడుపుతున్నామని, బుధవారం రుద్ర రుక్కమ్మ అనే వృద్ధురాలును కుక్కలు కరిచినట్లు కాలనీవారు తెలిపారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని కోరుతున్నారు.

నేడు లయన్స్‌భవన్‌లో కంప్యూటరైజ్ కంటి విభాగం ప్రారంభం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని అంగడి ప్రాంతం లయన్స్ భవన్‌లో కంప్యూటరైజ్ కంటి చికిత్స విభాగం ప్రారంభం కానున్నట్లు క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, క్లబ్ గవర్నర్ సంపత్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ అన్నప్రసన్నకుమారీ తదితరులు రానున్నట్లు తెలిపారు.

ముదిరాజ్ మండల కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ బుధవారం తెలిపారు. మండల అధ్యక్షుడిగా కొత్తూరు రమేష్, ప్రధాన కార్యదర్శిగా గంధం చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా బత్తిని లింగయ్య, కొమ్ము నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా రాము, సహాయ కార్యదర్శులుగా దశరథం, కుంట వాసు, ప్రచార కార్యదర్శిగా పాండవుల వెంకన్న, కోశాధికారిగా రవితోపాటు మరికొంత మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



హడలెత్తిస్తున్న గ్రామ సింహాలు

- లేగదూడలు, మూగజీవాలపై దాడులు
- ఐదునెలల్లోనే 15కుపైగా హతం
- ఆందోళనలో రైతులు, గొర్రెల కాపరులు
- భవిష్యత్‌లో మనుషులపై దాడులు చేసినా ఆశ్చర్యంలేదు..!




వ్యవసాయ బావుల వద్ద రోడ్లపై తిరుగుతున్న కుక్కలు



కుక్కల దాడిలో గాయపడిన దూడ(ఫైల్)

లింగాలఘణపురం: గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది. మూగ జీవాలపై దాడులు చేస్తూ కొరికి చంపేస్తున్నాయి. ఒక్కో గ్రామంలో నాలుగైదు కుక్కలు కలిసి అడవుల్లో తిరుగుతూ ఒంటరిగా ఉన్న లేగ దూడలపై ఒకేసారి దాడి చేసి విచక్షణారహితంగా కొరికి చంపేస్తున్నాయి. ఆ సమయంలో రైతులు వెళ్లిన వారిపై కూడా తిరగబడుతూ వారిని భయాందోళనలకు గురి చేస్తున్నాయి. మండల కేంద్రంలో గత ఆరేడు నెలలుగా పదిహేను మంది రైతుల లేగ దూడలను చంపేశాయి. రాత్రి వేళల్లో పాడి గేదెల పక్కనే దూడలను కట్టేసి వస్తే ఉదయం బావుల వద్దకు వెళ్లిన రైతులకు కుక్కల దాడిలో చనిపోయిన లేగలు దర్శనమిస్తున్నాయి. దీంతో పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే గొర్రెల మంద ఎక్కడైన ఒంటరిగా ఉంటే చాలు ఒక్కసారిగా మందపై పడి గొర్రెలను చంపేస్తున్నాయి. ఇలా మండలంలోని ప్రతి గ్రామంలో నాలుగైదు కుక్కలు మాంసానికి అలవాటు పడి మూగజీవాలపై దాడులు చేస్తున్నాయి. మండల కేంద్రంలో దండు స్వామి, కేమిడి సాయిమల్లయ్య, దండు రవి, బోయిని స్వామి, బుట్టెడి మోహన్‌రెడ్డి, కేమిడి వీరస్వామి, జాగిళ్లపురం బిక్షపతి ఇలా పదిహేను మందికిపైగా దూడలు చనిపోయాయి. ఇలానే వదిలేస్తే మాంసానికి మరిగిన కుక్కలు భవిష్యత్తులో మనుషులపై దాడులు చేసిన ఆశ్చర్యం వ్యక్తం చేయాల్సిన పనిలేదంటూ కొంత మంది రైతులు అంటున్నారు.

దూడను చంపాయి..



వ్యవసాయ బావి దగ్గర ఎనమిది నెలల దూడను కట్టేసి వస్తే రాత్రిపూట దాడి చేసి తిన్నాయి. ఉదయం పాలు పిండేందుకు వెళ్తే చనిపోయి ఉంది. అటు ఇటు చూడగా కొద్ది దూరంలో కుక్కలు కనిపించాయి. వాటిని కొట్టేందుకు వెళ్లితే నా మీదికే ఉరికొచ్చాయి.

- కేమిడి నర్సయ్య

వైద్యం చేయించినా బతుకలే



దుడ్డెపై కుక్కలు దాడి చేసి కరిచినాయ్.. ఎన్ని సూదులు ఇప్పించిన బతుకలే. రెండు రోజుల తర్వాత బాగా అవస్థపడి చనిపోయింది. కుక్కల దాడిలో దూడకు బాగా గాయాలయ్యాయి. క్రూర జంతువులకంటే ఘోరంగా కరుస్తున్నాయి.

- బోయిని కృష్ణ, లింగాలఘణపురం

కేసులు అయ్యే ప్రమాదం ఉంది

కుక్కలను చంపితే జంతుసంరక్షణ చట్టం పరిధిలో కేసులు అయ్యే ప్రమాదం ఉంది. గ్రామాల్లో కుక్కల బెడద ఉన్న మాట వాస్తవమే. కుక్కలను చంపేందుకు ఏ విధమైన అనుమతులు ఉన్నాయో జిల్లా పంచాయతీ అధికారిని అడిగి తెలుసుకుంటా.

- దిగంబరమ్, ఈఓపీఆర్‌డీ

పందుల స్వైర విహారం



చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గేటు ముందు పందులు స్వైర విహారం చేస్తుండడంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402

కూరగాయలు పండించాలి

లింగాలఘణపురం: ఇంటి పెరట్లోనే కూరగాయాలు పండించుకోవాలని లోడీ సాంఘిక సేవ సంస్థ డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి కోరారు. లోడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చీటూరు, కుందారంలో మహిళలకు కూరగాయ గింజలు, పండ్ల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ పద్ధతుల్లో పండించి కుటుంబమంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. జయరామ్, అర్లారెడ్డి, నాగేశ్వర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఎమ్మార్పీకే కూల్‌డ్రింక్స్ విక్రయించాలి



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని కూల్‌డ్రింక్స్ దుకాణాలు, కిరాణాదుకాణాలు, పాన్‌షాపులలో శీతల పానియాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఎమ్మార్పీ ధర కన్నా రూ.5 నుంచి రూ.10వరకు అధికంగా విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీ ధరలకే కూల్‌డ్రింక్స్ అమ్మేలా తగిన చర్యలు తీసుకోవాలి.

- గట్టు కృష్ణ, స్టేషన్‌ఘన్‌పూర్

పేదల కోసం హెల్త్ క్యాంపులు



మాట్లాడుతున్న రాజారపు ప్రతాప్

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా త్వరలో నియోజకవర్గంలో ప్రఖ్యాతిగాంచిన కామినేని ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జీవజ్యోతి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజారపు ప్రతాప్ అన్నారు. డివిజన్ కేంద్రంలో కామినేని ఆసుపత్రి డాక్టర్ జి.ప్రసాదరావుతో కలిసి ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. కామినేని ఆసుపత్రి ఎండీ, వైద్యుల సహకారంతో త్వరలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని, ఈనెల 6న చిల్పూరులో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ స్ఫూర్తిగా ఉచిత వైద్య సేవలు

దివంగత మహానేత డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తిగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని కామినేని ఆసుపత్రి డాక్టర్ జి.ప్రసాదరావు అన్నారు. మహానేత వైఎస్సార్ అంటే ఎంతో అభిమానమని, ఆయన బతికి ఉంటే పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేయన్నారు. సమావేశంలో సర్పంచ్ ప్రతాప్, జైహింద్‌రాజ్, ఉపేందర్, ఎండీ.జానీపాషా, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్‌ట్యూమర్ విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న విద్యార్థి జీవిత

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడానికి చెందిన మారపాక రాములు కూతురు చైతన్య డిగ్రీ పూర్తిచేశాక హైదరాబాదులో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నది. గత ఆరునెలల క్రితం బ్రెయిన్‌ట్యూమర్ రావడంతో పలు ఆసుపత్రులు తిరుగగ ఎక్కువ మొత్తంలో డబ్బులు కావాలనడంతో పేద కుటుంబం కావడతో ఇంటికి చేరుకున్నారు. 10వతరగతి వరకు కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని చిలుముల జీవితరాణికి విషయం తెలువడంతో బుధవారం రూ. 4వేలు ఆర్థిక సాయం చేసింది. కాగా తన కూతురుకు దాతలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

మొక్కల సంరక్షణపై శ్రద్ధ చూపాలి

జఫర్‌గఢ్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏపీఓ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈజీఎస్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఉపాధి పథకం ద్వారా నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా వీటిపై ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. వీటితో పాటు ఈజీఎస్ ద్వారా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణంపై ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. ఉపాధి కులీల బిల్లుల చెల్లింపు విషయంలో బ్యాంకుకు ఆధార్ లింకు తప్పని సరిగా చేయాలని సిబ్బందికి సూచించారు. వీటితో పాటు ఉపాధి హామీకి సంబంధించిన పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈజీఎస్ ఇంజనీరింగ్ అధికారి కిరణ్‌కుమార్, టీఏలు స్వరూప, యాకయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సేవలతో సమాజంలో గుర్తింపు



దుస్తులు పంపిణీ చేస్తున్న లక్ష్మి

రఘునాథపల్లి: సేవలతో సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని వర్దన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కత్తుల లక్ష్మి అన్నారు. మండలంలోని భాంజీపేట శివారు పిట్టలగూడెం వాసులకు ఆమె దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ దుర్భర జీవితాలు గడుపుతున్న గూడెం వాసుల దుస్థితిని తమ సంస్థ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. త్వరలో పిట్టలగూడెంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గూడెం వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రవీందర్, కళాదర్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో



స్టేషన్ ఘన్‌పూర్
మహాలక్ష్మీ-
అర్జున్ రెడ్డి
లక్ష్మీ-
నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 30న బుక్ చేసుకున్న వినియోగదారులకు జూలై 03న గ్రామీణ ప్రాంతాల వారికి 04వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884
జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 30న బుక్ చేసుకున్న జూలై 03న గ్రామీణ ప్రాంతాల వారికి 04న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

పునాదుల్లో నిలిచిన 'వంటగది'

చిల్పూరు: స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న వంటగది బేస్‌మెంట్ వరకు పనులు చేసి అలాగే వదిలేశారు. దీంతో వంటగది లేక మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు.



క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

లింగాలఘణపురం: క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై దృష్టి పెట్టాలని తహసీల్దార్ కె.నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని చీటూరులో మండల స్థాయి స్కూల్‌గేమ్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను తహసీల్దార్ కె.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ శంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లోను రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రారెడ్డి, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ మధు, ఎస్ఎంసీ చైర్మన్ సత్తయ్య, పీఈటీలు హన్మంతరావు, ముస్తాఫా, వెంకటేశ్వర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, గోపాల్‌రావు, పద్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ నారాయణ

ఎండీ.తహసీన్‌ను సన్మానించిన హెచ్‌ఎంలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ.తహసీన్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉద్యోగ ఇన్సెంటివ్ అవార్డు అందుకోగా బుధవారం వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కె.విజయ సురేఖ, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రవీణ్, సోమయ్య, కె.రమేష్, వసంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తహసీన్‌ను సన్మానిస్తున్న హెచ్‌ఎంలు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చిల్పూరు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అందుకే గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు అని ఎంపీపీ జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ స్వామినాయక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంజిత్‌రెడ్డిలు అన్నారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నష్కల్, చిన్నపెండ్యాల, రాజవరం, వెంకటాద్రిపేట గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు నంగునూరి రాధిక, భూక్య సుధాకర్, తాళ్లపల్లి సమ్మయ్య, బత్తుల వినోదసూర్యనారాయణల అధ్యతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశాల్లో ఎంపీటీసీ సంపత్, సుదర్శన్, దామోదర్, సంపత్‌రెడ్డి, యాదగిరి, లింగారెడ్డి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

మాదారం కాంగ్రెస్ అధ్యక్షుడిగా అశోక్



రఘునాథపల్లి: మండలంలోని మాదారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా బాల్నె అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెతావత్ హర్యానాయక్, ఎల్లబోయిన మల్లయ్య, అరూరి బాలస్వామి సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గ్రామ అధ్యక్షుడిగా అశోక్‌తో పాటు, ఉపాధ్యక్షులు అరూరి వెంకటనర్సయ్య, కెతావత్ తిరుపతి, సహయ కార్యదర్శులు అరూరి యాదగిరి, బూరుగు పరుశరాములు, ఎండీ అస్లాం, కెతావత్ నర్సింహ, కోశాధికారి ఎల్లబోయిన సంపత్, కార్యవర్గ సభ్యులుగా రాజ్‌కుమార్, మల్లయ్య, ధేవ్య, రాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రి గుండె విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే బోనగోరి ఆరోగ్యం, మండల అధ్యక్షుడు మంద రమేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైకి సన్మానం

చిల్పూరు: ఇటీవల ఉత్తమ అవార్డును అందుకున్న చిల్పూరు ఎస్సై కరుణాకర్‌ను బుధవారం మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు జంగిటి కుమార్, కుమారస్వామి, పిట్టలరవి, సాంబరాజు, వెంకన్న, నాగరాజు, మల్లేశం, శాలువాతో ఘనంగా సన్మానించారు.



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

ముగిసిన మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలు

చిల్పూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయికి ఎంపికైన బాలబాలికలకు వచ్చే నెల 12, 13 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారన్నారు.

గణేషుడికి పూజలు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలలో ఆదర్శయూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు బుధవారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సంజీవరావు, ఎస్సై కరుణాకర్, సర్పంచ్ సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్, ఉపసర్పంచ్ గుంపుల రవీందర్‌రెడ్డి, తాళ్లపల్లి ప్రవీణ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్వామి,హరీష్, గణేష్, కిరన్, సర్ధార్,చంద్రం,నాగరాజు, టి.వెంకటయ్య, జగన్నాదం, లింగారెడ్డి,గజ్జెలదామోధర్, జగన్నాదం తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ

రఘునాథపల్లి: వినాయక చవితి ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వందలాది మందికి అన్నదానం చేశారు. అంతకు ముందు ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన గణనాయుడికి అత్యంత భక్తి శ్రద్ధలతో అర్చనలు చేసి అన్నప్రసాదాలు, నైవేథ్యం సమర్పించారు. అన్నదానంలో సుమారు 500 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శంకర్‌లింగం, శంకరయ్య, చిరంజీవులు, సోమేశ్వర్, వీరవజ్రయ్య, వెంకటరమణ, బచ్చు శ్రీను, పాల్గొన్నారు.

చిల్పూరు: తెలంగాణ కాలుష్య నివారణ మండలి వారి సౌజన్యంతో న్యాలకొండ భాస్కర్‌రావు,ఉమ దంపతులు మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన మారేపల్లి కిషన్‌రెడ్డికి వినాయక చవితి రోజు మట్టి వినాయకున్ని అందించగా యాదవ కాలనీలో ఏర్పాటు చేశారు. కాగా బుధవారం కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సాంబరాజు, అశోక్, రాజు, సందీప్,సారయ్య, వీరయ్యలు పూజలు నిర్వహించారు.

ముస్తాబైన స్త్రీ శక్తి భవనం

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద నిర్మించిన స్త్రీశక్తి భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఐదేళ్ల క్రితం పనులు చేపట్టిన భవనం ఎట్టకేలకు పూర్తయింది. రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన భవనంలో సమావేశ హాల్, మూడు గదులు, పై ఫ్లోర్‌లో ఐదు గదులతో నిర్మించారు. ఇన్నాళ్ల నవభారతి మండల సమాఖ్య అద్దె భవనంలో ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడ్డారు. మండలంలోని 53 గ్రామాఖ్య సంఘాలలోని 1220 మహిళా సంఘాలకు మండల కేంద్రంలో నూతన భవనం సిద్ధం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్త్రీ శక్తి భవనం పై ఫ్లోర్‌లో జాతీయ ఉపాధి హామికి కేటాయించారు. ఉపాధి హామీలో 14429 మంది కూలీలకు జాబ్ కార్డులు, 1044 శ్రమశక్తి సంఘాలు ఉన్నాయి. వీటి నిర్వహణకు మండల పరిషత్ కార్యాలయంలోని ఇరుకు గదుల్లో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. సెప్టెంబర్ 1న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య చేతుల మీదుగా భవనం ప్రారంభించేందుకు సిద్ధం చేశారు.

చీటూరులో ఆకతాయిల ఆగడాలు

లింగాలఘణపురం: మండలంలోని చీటూరు ఉన్నత పాఠశాలలో ఆకతాయిల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు గదుల గోడ, మరోచోట పాత గోడను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. అంతే కాకుండా గోడలకు ఉన్న బోర్డులను ధ్వంసం చేశారు. పాఠశాలకు సెలవులు వస్తే చాలు ఇక గ్రామానికి కొద్ది దూరంలో ఉండడంతో ఆకతాయిలంతా పాఠశాలకు వెళ్లి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో అనేకసార్లు గ్రామస్తులకు విన్నవించామని, ఇప్పటికైన పోలీసులు స్పందించి ఆకతాయిలను అడ్డుకోవాలని హెడ్మాస్టర్ శంకర్‌రెడ్డి కోరుతున్నారు.

రైతు సమన్వయ సమితి సమావేశాలు

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం, సిరిపురం, గుమ్మడవెల్లి, జీడికల్, లింగాలఘణపురం, నెల్లుట్ల, నాగారం గ్రామాల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలను టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యుల పేర్ల జాబితాను తీసుకున్నారు. సమావేశాల్లో సర్పంచ్ యాదయ్య, ఉపేందర్‌రెడ్డి, రాజు, ఉపేందర్ ఉన్నారు.

ఇంటర్వ్యూ

అంశం : గణేష్ ఉత్సవాలు

పుల్లా సంజీవరావు,
ఏసీపీ, స్టేషన్‌ఘన్‌పూర్



స్టేషన్‌ఘన్‌పూర్:

ప్రశ్న: గణేష్ నిమజ్జనాలు ఎప్పుడు జరుగుతున్నాయి? ఎన్ని విగ్రహాలున్నాయి?

జవాబు: డివిజన్ వ్యాప్తంగా సెప్టెంబర్ 3న గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను చేయనున్నారు. డివిజన్ వ్యాప్తంగా దాదాపు 650కి పైగా, డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో దాదాపు 200 విగ్రహాలున్నాయి.

ప్రశ్న: ఎలాంటి ముందస్తు చర్యలు చేపడుతున్నారు?

జవాబు: స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల విగ్రహాలను స్థానిక రిజర్వాయర్‌లో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జన ప్రదేశం వద్ద వాహనాలు వెళ్లే విధంగా ర్యాంప్‌తో పాటు లైటింగ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: ట్రాఫిక్ నియంత్రణకు ఏ చర్యలు చేపడుతున్నారు?

జవాబు: ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలుగకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నాం. కొత్తపల్లి క్రాస్ రోడ్డు నుంచి నిమజ్జన ప్రదేశం వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. విగ్రహాలు వేసిన అనంతరం వాహనాలను దేశాయితండా మీదుగా తరలించేలా చర్యలు చేపట్టాం. రిజర్వాయర్ కట్టకు ఇరువైపుల బారికేడ్లను ఏర్పాటు చేస్తాం.